ANDHRA JYOTI, Vijayawada. Regd. No. H. 543 ఉదయం 20/8/2 ★★ Telephone: 1343

చందారేట్లు

	హైదరాబాద్ లో	పోస్టు లో
	రు. న. పై	రు. న. పై
ఒక మాసానికి	2-65	2-75
మూడు మాసాలకు	7-75	8-00
ఆరు మాసాలకు	15-50	16-00
సంవత్సరానికి	31-00	32-00

మేనేజర్ ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

ప్రాసెస్ బ్లాకులు
అవటోవ, బైన్ బ్లాకులు సకాలంలో చేయివ్వగలము
ఆంధ్రజ్యోతి పో. బా. నెం. 334, విజయవాడ-2

సంపుటి 5 :: సంచిక 330 | విజయవాడ, జూన్ 3, 1965 గురువారం | 6 పేజీలు :: 8 పైసలు

హిందీతోపాటు ఇంగ్లీషు వినియోగానికి భాషా చట్టం సవరణ

యు. పి. ఎస్. సి. పరీక్షలను ప్రాంతీయ భాషలలో నిర్వహించడానికి కూడా

కాంగ్రెసు వర్కింగ్ కమిటీ ఏకగ్రీవ నిర్ణయం

పార్లమెంటు సమావేశంలో బిల్లు ప్రతిపాదించగలరట

న్యూఢిల్లీ, జూన్ 2—

భాషా సమస్యపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నేటి ఉదయం తిరిగి సమావేశం అయినప్పుడు ఏకాభిప్రాయానికి వచ్చింది.

ప్రాంతీయ భాషలను పరిపాలన నిర్వహణకు, విద్యా బోధనకు, కేంద్ర పబ్లిక్ సర్వీసు పరీక్షలలో వినియోగించాలనే ప్రతిపాదనకు వర్కింగ్ కమిటీ సభ్యుల అభిప్రాయం పూర్తిగా అనుకూలంగా వున్నట్టు ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి పేర్కొన్నారు.

ఈ నిర్ణయాన్ని సాధ్యమైనంత త్వరలో అమలుజరపాలని కాంగ్రెస్ కార్యవర్గం అభిప్రాయపడినట్టు ప్రధాని తెలిపారు.

భారత ప్రభుత్వం అధికార వ్యవహారాల నిర్వహణకు హిందీతోపాటు, ఇంగ్లీషును కూడా వినియోగించడానికి అధికార భాషా చట్టాన్ని సవరించాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు.

త్రిభాషా మాక్రాన్ని పూర్తిగా అమలు సవరించాలని కాంగ్రెసు వర్కింగ్ కమిటీ ఏకగ్రీవంగా నిర్ణయించింది. రాజ్యాంగంలోని 18 వ అధ్యాయంలో పేర్కొన్న అన్ని భాషలలోను కేంద్ర ప్రభుత్వోద్యోగాలకై కేంద్ర పబ్లిక్ సర్వీసు పరీక్షలను నిర్వహించాలని కూడ ఏకగ్రీవంగా నిర్ణయించారు.

విన్నవాత్రి ఈ సమస్యపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ స్థూలంగా నిర్ణయాలను గైకొన్నప్పటికీ నేటి ఉదయం మరికొంత సేపు గంట సేపు కొనసాగింది.

సమావేశానికి ఆహ్వానించబడిన కేంద్ర విద్యా మంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా భాషా సమస్యపై ప్రసంగించారు. రాజ్యాంగంలో పేర్కొన్న 14 భాషలను వినియోగించడం దేశసమైక్యతను బలహీనపరచగలదని, అదే విధంగా హిందీ భాషకు హోదికభాషనే అభిప్రాయాన్ని వ్యక్తపరచినట్టు తెలుస్తున్నది.

(కొంతసేపు పిదప ఆయన కాంగ్రెసు వర్కింగ్ కమిటీ అభిప్రాయాలతో ఏకీభవించారు.

ఈ నిర్ణయాల దృష్ట్యా కేంద్ర ఉపసంఘం సూచించిన బిల్లుసవరింపు, వచ్చే పార్లమెంటు సమావేశంలో ప్రతిపాదించడం జరుగుతుంది తమ విద్యా విధానంలో అన్ని రాష్ట్రాలు త్రిభాషా మాక్రాన్ని అమలుజరపడం కాంగ్రెసు వర్కింగ్ కమిటీ నిర్ణయాల దృష్ట్యా తప్పనిసరి అవుతుంది. త్రిభాషా సూత్రాన్ని పాఠ్యవిద్యాలయం స్థాయికి విస్తరించేసి, దానిని అచ్చితంగా అమలు జరపవలసి వస్తుంది.

కేంద్ర పబ్లిక్ సర్వీసు పరీక్షలను ప్రాంతీయ భాషలలో నిర్వహించడంతోపాటు హిందీ, ఇంగ్లీషులలోనిర్వంధ ప్రశ్న పత్రాలు వుండాలని,హిందీ భాషలో కేంద్ర పబ్లిక్ సర్వీస పరీక్షలు జరపబోవే అభ్యర్థికి రాజ్యాంగంలోని 18 వ అధ్యాయంలోని భాషలలోని ఏకో ఒక భాషలో ఒక ప్రశ్న పత్రం వుండాలని కాంగ్రెసు కార్యవర్గం నిర్ణయించినది.

ఇంగ్లీషు భాషకు ప్రముఖస్థానం వున్నదనే దృష్ట్యా ఆ భాషను బోధించాలని కాంగ్రెసు వర్కింగ్‌కమిటీఅభిప్రాయం వ్యక్తపరచినది కాంగ్రెసు వర్కింగ్ కమిటీ ఆమోదించిన తీర్మానం పాఠం.

(1) త్రిభాషా పథకాన్ని అన్ని రాష్ట్రాలు విద్యాపథకంలో ప్రవేశపెట్టడం, దానిని విశ్వవిద్యాలయం స్థాయికి విస్తరించేయడం, అచ్చితంగా అమలు జరపడం అత్యావశ్యకత అయివుంటుంది.

(2) కేంద్ర పబ్లిక్ సర్వీస్ పరీక్షలను ఇంగ్లీషు, హిందీ రాజ్యాంగంలోని 18 అధ్యాయంలోపేర్కొన్నఇతర జాతీయభాషలలోను నిర్వహించాలి. దీనిని త్వరితగతిని అమలు జరపడానికి అన్ని చర్యలు గైకొనాలి.

(3) కేంద్రం పబ్లిక్ సర్వీసు పరీక్షలలో హిందీ, ఇంగ్లీషులలో నిర్బంధ ప్రశ్నపత్రాలు వుంటాయి. హిందీ భాషగల అభ్యర్థి అయిన పక్షంలో 18 వ అధ్యాయంలో ఏ భాషలోనైనా ఒక ప్రశ్నపత్రం వుంటుంది.

(4) దీనిని సాధించడానికి సాధ్యమైనంత త్వరలో ప్రతి రాష్ట్రం జాతీయ భాషను పరిపాలన నిర్వహణకు పాఠ్యవిద్యాలయం స్థాయిలో విద్యా బోధనకు వినియోగించాలి.

(5) పాఠశాలలో, పాఠ్య విద్యాలయం స్థాయిలో కూడ హిందీ బోధన క్రమాణాలను క్రమానుగతంగా హెచ్చించాలి.

(6) హిందీ అభివృద్ధికి, దానిని క్రమానుగతంగా వినియోగించడానికి దళవారి కార్యక్రమం రూపొందించడం జరుగుతుంది కేంద్ర ప్రభుత్వం అధికార భాషగాను, "లింక్" భాషగాను వినియోగించే విధంగా దానిని అమలు జరుపుతారు. రాజ్యాంగంలోని 351 నిబంధన సవరించి, హిందీ భాషాభివృద్ధి వుంటుంది.

(8) ఇతర జాతీయ భాషల అభివృద్ధికి కార్యక్రమాన్ని రూపొందించి, దానిని అమలు చేస్తారు.

ప్రధాని శ్రీ శాస్త్రి వివరణ

భాషాసమస్యపై కాంగ్రెసు వర్కింగ్ కమిటీ నిర్ణయాలు ఏకగ్రీవంగా జరిగినట్టు ప్రధాని శ్రీ శాస్త్రి వివరించారు.

శ్రీ శాస్త్రి పత్రికలవారితో మాట్లాడుతూ సర్చలు జరగడానికి ముందు "కొంత భేదాభిప్రాయం" వున్నట్టు తెలిపారు. అయితే దీనికి ప్రాంతీయ భాషలను పరిపాలన నిర్వహణకు, విద్యాబోధనకు (విద్యాబోధనలో ఉన్నత స్థాయి వరకు కూడా) వినియోగించాలనే అభిప్రాయానికి "పూర్తిగా అనుకూలంగా" "ఏకీభావం" కుదిరిందని అన్నారు.

భాషా సవరణ బిల్లును వచ్చే పార్లమెంటు సమావేశంలో ప్రతిపాదించ మన్నట్టు ప్రధాని శ్రీ శాస్త్రి ప్రకటించారు భాషా సమస్యపై అభిప్రాయ భేదాలు ఇంతటితో సమసిపోయి వచ్చేనని శ్రీ శాస్త్రి అన్నారు.

మంగళవారంనాటి చర్చల వివరాలు

హిందియేతర ప్రాంతాలవారికి నైపుణ్యాన్నిచ్చిన హామీలను పొందుపరుస్తూ, అధికార భాషాదట్టానికి సవరణలు తీసుకురావడంపైన కేంద్ర పబ్లిక్ సర్వీస్ పరీక్షలను ప్రాంతీయ భాషలలో నిర్వహించడంపైన కాంగ్రెసు వర్కింగ్ కమిటీ, ముఖ్యమంత్రుల వేర్వేరు సమావేశాలలో విశాల ప్రాతిపదికపై ఏకాభిప్రాయం వచ్చినట్టు భావిస్తున్నారు.

అధికార భాషాదట్టానికి సవరణ తీసుకురావడంతోపాటు, వచ్చే పార్లమెంట్ సమావేశంలో త్రిభాషా సూత్రాన్ని పొందుపరుస్తూ తీర్మానాన్ని కూడా ప్రతిపాదించాలనే సమస్యపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం అంగీకరించినది.

మూడు గంటలకుపైగా జరిగిన వర్కింగ్ కమిటీ సమావేశానికి రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా హాజరయ్యారు. పైన పేర్కొన్న అంశాల ప్రాతిపదికపై బుధవారం నాడు లాంఛనంగా తీర్మానాన్ని ఆమోదించగలరని భావిస్తున్నారు.

కేంద్ర మంత్రివర్గం ఉపసంఘం నివేదికను సభ్యులకు అందజేసిన పిదప ముఖ్యమంత్రుల సమావేశం జరగడానికి వీలుగా కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం వాయిదా పడింది. ప్రధాని శ్రీ శాస్త్రి అధ్యక్షతన జరిగిన ముఖ్యమంత్రుల సమావేశం దాదాపు రెండు గంటలసేపు జరిగింది.

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ, ముఖ్యమంత్రుల సమావేశాలు జరగడానికి ముందు ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి తన మంత్రి

(మిగతా 2 వ పేజీలో)

టేక్‌చంద్ కమిటీ నివేదిక

కేంద్రం పునః పరిశీలించాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సూచన

న్యూఢిల్లీ, జూన్ 2— టేక్‌చంద్ కమిటి నివేదికకు సంబంధించిన అంశాలను కేంద్రం పునఃపరిశీలించి, రాష్ట్రాలకు సంప్రతించి తిరిగి ఆ నివేదికను కమిటికి సమర్పించాలని కాంగ్రెసు వర్కింగ్ కమిటీ నేడు నిర్ణయించింది.

మద్యనిషేధం అమలుకు సంబంధించిన విషయంలో పక్షాలమధ్య అభిప్రాయ భేదాలు వున్నకారణంగా కమిటీ ఈ నిర్ణయం తీసుకున్నది

త్రిపురలో కర్ఫ్యూ

త్వరలోనే కేంద్రం ఉత్తర్వులను జారీ చేస్తుందని శ్రీ బలరామరెడ్డి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 2—

బియ్యంలో కర్ఫ్యూ పూర్తిగా నిషేధిస్తూ కేంద్ర ప్రభుత్వం త్వరలోనే ఉత్తరువులను జారీచేస్తుందని వ్యవసాయ మంత్రి శ్రీ ఎ. బలరామరెడ్డి నేడు చెప్పారు.

శ్రీ బలరామరెడ్డి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన ప్రతిపాదన దృష్ట్యా కేంద్రం ఉత్తరువులను సంప్రదిస్తున్నదని చెప్పారు.

బియ్యంలో కర్ఫ్యూ ఏమాత్రం అవకాశాన్ని కల్పించినా అరువులో వుండడానికి కక్కుంకానంత కర్ఫ్యూ దారితీస్తున్నదని ఆయన అన్నారు.

బియ్యంలో వుండదగు నూకల శాతం విషయమై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన సూచనలను కూడా కేంద్రం ఆమోదించిందని ఆయన వెల్లడించారు.

మామూలు రకంలో 15 శాతం, పప్పురకంలో పన్నెండున్నర శాతం, ఉప్పుడు బియ్యంలో పదిశాతం నూక వుండడానికి అనుమతిస్తారని ఆయన తెలిపారు.

దీర్ఘకాలం నిల్వచేయడంవల్ల రంగుమారిన

(మిగతా 4 వ పేజీలో)

లోకంతీరు

"ఏమయ్యోయ్ ! కళ్ళు పోతాయ్. దేవుడి ప్రసాదం అలా టివిన్‌లా తింటే."

చౌఎన్-లై రావల్పిండి రాక

విమానాశ్రయంలో ప్రెసిడెంట్ అయూబ్ స్వాగతం

రావల్పిండి, జూన్ 2— చైనా ప్రధాని చౌఎన్-లై ఆఫ్రికన్ దేశాలలో పర్యటనకై వెళుతూ నేడు ఇక్కడికి వచ్చారు. ఆయన పాకిస్తాన్‌లో ఒకరోజు వుంటారు.

ఆయనకు విమానాశ్రయంలో ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ స్వాగతం చెబుతూ, చైనా-పాకిస్తాన్ మైత్రి గణనీయంగా పెంపొందుతున్నదని, ఉభయదేశాల మధ్య సత్సంబంధాలు సహకారం స్థిరంగా వర్ధిల్లుతున్నవని పేర్కొన్నారు.

శ్రీ చౌఎన్ చైనికమర్యాదలతో ఉత్సాహభరితమైన ఘనస్వాగతమిచ్చారు. విమానాశ్రయానికి వచ్చిన వారిలో ఆర్మీరియన్ ప్రెసిడెంట్ మహమ్మద్ బెన్‌బెల్లా, ప్రత్యేక దూత శ్రీ మహమ్మద్ యాజీద్ వున్నారు.

జూన్ మాసాంతంలో ఆల్జీర్స్‌లో ప్రారంభంకానున్న ఆఫ్రో-ఆసియన్ ఇతరాగ్ర పథకపు వర్షాహాలు చేస్తున్న సందర్భంలో శ్రీ యాజీద్ ప్రస్తుతం ఆసియన్ దేశాలలో పర్యటిస్తున్నారు.

పోలెండ్ రాయబారి శ్రీ ఎ. వెస్టర్నెంకో కూడా విమాన శ్రయానికి హాజరైనారు.

శ్రీ చౌఎన్-లై, ఆయన బృందం విమానాశ్రయం నుంచి కార్లలో బయలుదేరి పెద్ద జనసందోహాల అనందోత్సాహంతో బాణాలు తీరి వుండగా పాత నగరంలో సుందరంగా అలంకృతమైన పీకింగుండా ప్రయాణంచేశారు

శ్రీ చౌ. ప్రెసిడెంట్ అయూబ్‌ల నేటి ఉదయం ఇష్టాగోష్ఠి చర్చలు జరుపుతారు. శ్రీ చౌ రాత్రి యాబీమ్ కలుసుకుంటారు

చైనా ప్రధాని శ్రీ చౌఎన్-లై రేపు ఇక్కడి నుంచి బయలుదేరి రావల్పిండి వెడతారు.

ధన్‌బాద్ సమీపాన కలకత్తా గ్రాండ్ ట్రంకు రోడ్డులో జరిగిన ప్రమాదంలో మృతులైనవారి కుటుంబాలకు వంచించిన నిమిత్తం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి ప్రధాన కార్యాలయం వారు బీహార్ రాష్ట్రానికి తక్షణసాయం పంపినట్టు న్యూఢిల్లీ వార్త.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు కార్యక్రమ పురోగతి

హైదరాబాద్‌లో అధికార ప్రతినిధి వివరణ

జూన్ 10 వ తేదీన కంట్రోల్ బోర్డు సమావేశం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 2—

నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల కంట్రోల్ బోర్డుల సంయుక్త సమావేశం జూన్ 10 వ తేదీన ఇక్కడ జరుగుతుంది

ఈ రెండు ప్రాజెక్టుల ముఖ్యంగా నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణంలో సాధించిన పురోభివృద్ధిని ఈ సమావేశం సమీక్షిస్తుంది.

వచ్చే సంవత్సరం జూన్ నాటికి దాదాపు అయిదువేల అడుగుల ఎకరాల సాగునీటి నిమిత్తం నాగార్జునసాగర్ నీటిని వినియోగించుకోగలమని అధికారులు నిర్ధారణ చేశారు.

అన్నిచోట్ల కొరతగావున్న సిమెంటు విషయంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులు మినహాగా అనుకున్న ప్రకారం పనులు జరుగుతున్నవని అధికార ప్రతినిధి చెప్పారు.

కిందటి సంవత్సరం సంభవించిన జల ప్రళయంవల్ల నాగార్జునసాగర్ అనకట్టకుద్దకూలిపోయిన రోడ్డు వంతెన విషయమై దర్యాప్తు జరిపేనిమిత్తం కేంద్ర జల, విద్యుచ్ఛక్తి వనరుల మంత్రి శ్రీ రామకృష్ణన్ అధ్యక్షుడుగా ఏర్పాటైన విచారణ సంఘం నివేదిక ప్రాజెక్టు అధికారులకు ఇంతవరకు చేరలేదని తెలుస్తున్నది.

ఈ నివేదిక సమావేశంలో అంతిమ కంట్రోల్ బోర్డు సమావేశంలో చర్చకు రాగలదని తెలుస్తున్నది.

పెకింగ్‌లో సైనిక విన్యాసాలు

పెకింగ్, జూన్ 2— విన్న పెకింగ్ వీధులలో వందలాది చైనీస్ సైనికాధికారులు, సైనికులు విన్యాసాలు జరిపారు. వారందరు ఉత్సాహభరిత యూనిఫారాలు ధరించారు.

విజయవాడలో ఉష్ణోగ్రత

విజయవాడ, జూన్ 2—

విజయవాడలో నేటి అధిక ఉష్ణోగ్రత 117 ఫారన్‌హైట్ డిగ్రీలు.

పాక్ దుష్ప్రచారం

భారత ప్రభుత్వం అరికట్టాలని శ్రీ ఛటర్జీ విజ్ఞప్తి

కలకత్తా, జూన్ 1 — పాకిస్తాన్ యదార్థ స్వరూపాన్ని ప్రపంచం ముందుంచడానికి ప్రభుత్వం పరిగా ప్రయత్నించాలని పార్లమెంట్ సభ్యుడు శ్రీ ఎన్. సి. ఛటర్జీ విన్న ఇక్కడ తెలియజేశారు.

భారతదేశ గౌరవ ప్రతిష్ఠలకు భిన్నంగా పాకిస్తాన్ చేస్తున్న ప్రచారం విషయం ఆయన ప్రస్తావించారు.

సమస్య నిర్లక్ష్యం చేయరాదని ఆయన విన్న చేసిన పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

1965 జూన్ 3 చలనచిత్ర నవశకంలోని 65 వ రోజు ఆంధ్రప్రేక్షకుల విశాల హృదయావిష్కారంలో 65 వ జయపతాక తోడిదొంగలు

తూర్పు పాకిస్తాన్ సరిహద్దులో లాతితిల్లా-దుమబారి రంగంలో యుద్ధ విరమణకు ఇండియా చేసిన విజ్ఞప్తి

లాతితిల్లా ప్రాంతంలో యుద్ధ విరమణకు కరాచీ తిరస్కృతి

షిల్లాంగ్, జూన్ 2—

అస్సాం-తూర్పు పాకిస్తాన్ సరిహద్దులోని లాతితిల్లా-దుమబారి రంగంలో యుద్ధ విరమణకై ఇండియా చేసిన విజ్ఞప్తిని పాకిస్తాన్ తిరస్కరించింది.

ఈ రంగంలో విన్న 80 వరోజు జరుగుతూ విస్కారణమైన పాకిస్తాని కాల్పులు కొనసాగినవని నేడిక్కడ అధికార ప్రతినిధి చెప్పారు.

ఇండియా, పాకిస్తాన్ ప్రాంతీయ సైనికాధికారులు విన్న ఉదయం కరార్ జిల్లాలో విలీంగంజ్ సమీపాన సుర్‌మాంది వద్ద సమావేశమయ్యారు.

పాకిస్తాన్ సేనలు దురాక్రమణ పోకడలను వ్యక్తపరిచాయని ఇండియా చేసిన విజ్ఞప్తిని పాకిస్తానీయులు తిరస్కరించారని, అందువల్ల యుద్ధ విరమణ ఒప్పందం కుదరలేదని అధికార ప్రతినిధి ప్రకటించారు.

సేనల సమీకరణ, కందకాల త్రవ్వకం, కొత్త బంకర్ల నిర్మాణం వంటి యుద్ధసన్నాహాలు పాకిస్తాన్ సరిహద్దులోని దర్మనగర్ వద్ద యుద్ధ విరమణ అర్థవంతం కాగలదని పాకిస్తాన్ ఇండియా వ్యక్తంచేసింది.

ఇండియా సూచనను అంగీకరించడానికి పాకిస్తాన్ ప్రాంతీయ సైనికాధికారి విరాకరించారని, కాబట్టి యుద్ధ విరమణ ఒప్పందం సాధ్యం కాలేదని అధికార ప్రతినిధి తెలియజేశారు.

ఉభయ పక్షాలు తిరిగి సమావేశ మయ్యేదీ లేదో తెలియదు.

నేటి ఉదయం రెండు గంటలకు పాకిస్తానీయులు కాల్పులు తిరిగి ప్రారంభమయ్యాయని వారు ఈ ప్రాంతంలో సుమారు 150 రౌండ్లు కాల్పులు జరిపారని అధికార ప్రతినిధి చెప్పారు.

వెంకటేశ్వర సినిమా కథలు రచన గోపీచంద్-వెల ఒక రూపాయి. పోస్టేజి 75 పై. కె.వి.వి. పబ్లికేషన్స్ - మచిలీపట్నం 17

1965 జూన్ 3 గురువారం
శ్రీ విశ్వావసునామ సంవత్సర
జ్యేష్ఠ శుద్ధ చవితి
చవితి: మ॥ 2.11
పునర్వసు: ఉ॥ 7.54
వర్జ్యం: మ॥ 3.11 నుంచి 4.38 వరకు

1965 జూన్ 4 శుక్రవారం
శ్రీ విశ్వావసునామ సంవత్సర
జ్యేష్ఠ శుద్ధ పంచమి
పంచమి: మ॥ 11.17
పుష్యమి: ఉ॥ 5.44
శ్లేష: తె॥ 3.54
వర్జ్యం: సా॥ 5.38 నుంచి 7.02 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

గుప్తధనం

స్వచ్ఛందంగా తమ గుప్తధనాన్ని వెల్లడించేవారికి ఆర్థిక మంత్రి ప్రకటించిన సౌకర్యాలకు గడువు తీరిపోయింది. ఆయన సంకల్పం ఎంతవరకు ఫలప్రదమైంది? ఈ ప్రశ్నకు లభించిన సమాధానమాత్రం ఉత్సాహకరంగా లేదనే చెప్పాలి.

దేశంలో అజకు రాకుండా వున్న ధనాన్ని రకరకాలుగా అంచనా వేస్తున్నారు. అది వెయ్యికోట్ల రూపాయ లుండవచ్చునని కొందరు, రెండువేల కోట్లకు తక్కువ వుండదని మరికొందరు భావిస్తున్నారు. ఇంకొందరాలా ఎక్కువ వుంటుందని మరికొందరు చెబుతున్నారు. అజకు దాని ధనాన్ని విస్తార భాగం వెక్కడ వేయడం కష్టమైనా మేరకంటే వేల కోట్ల లెక్కలోనే వుంటుందనడంలో సందేహం లేదు.

ఇంత పెద్ద మొత్తం అజకు రాకుండా, "బ్లాక్ మనీ"గా చెలామణీ కావడం ఒక రకంగా మన ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తున్నది. ధరల పెరుగుదలకు ప్రత్యక్ష కారణాలలో ఇదొకటని ఆర్థిక వేత్తలు చెబుతున్నారు. ద్రవ్యోల్బణ భారం ఈ గుప్తధనంతో చాలా పెరిగిపోతున్నది. ప్రధానంగా దీని వల్ల ప్రభుత్వ కోశాగారానికి నష్టం వాటిల్లుతున్నది. పన్నుల రూపేణా ప్రభుత్వానికి చేరవలసిన కొన్నివందల కోట్ల ధనం రాకుండా పోతున్నది.

స్వచ్ఛందంగా గుప్తధనాన్ని వెల్లడించేవారికి పన్నుల చెల్లింపులో కొన్ని రాయితీలను క్రిందటి బడ్జెట్ సందర్భంలో ప్రకటించారు. ఆ రాయితీలను వినియోగించుకొనడానికి మూడు నెలల వ్యవధి ఇచ్చారు. మొన్న మే 31 వ తేదీతో ఆ గడువు పూర్తి అయింది.

ఆ మూడు నెలల వ్యవధిలో 50 కోట్ల రూపాయలు మాత్రమే గుప్తధనం బయటపడిందని తెలుస్తున్నది. ఇంకా వెల్లడి కావలసిన వేల కోట్ల ధనంతో పోల్చితే ఇది పరిగణించదగిన మొత్తం కానే కాదు. శిక్ష వుండబోదని హామీ ఇచ్చినా, పన్నులో రాయితీ ఇచ్చినా, తమ అక్రమార్జనను బయట పెట్టడానికి వ్యక్తులు ముందుగు రాలేదు ఈ మేరకు ఆర్థిక మంత్రి పథకం విఫలమైందని చెప్పక తప్పదు.

దేశంలో నైతిక ప్రమాణాలు ఎంతగా దిగజారిపోయాయో తెలుసుకొనడానికి ఈ గుప్తధనం ఒక తార్కాణం. అయితే ఈ అవినీతికి బాధ్యతను కేవలం పన్నులను ఎగవేసేవారికే అంటకట్టడానికి వీలులేదు. వారితో పాటు పన్నులను వసూలుచేసే ప్రభుత్వ యంత్రాంగంకూడా దానిలో భాగాన్ని పంచుకోవాలి. అక్రమ మార్గాలద్వారా ధనం ఆర్జించేవారు దాన్ని స్వచ్ఛందంగా వెల్లడిస్తారనుకోవడం భ్రమ. కావలసినంత శక్తి, అధికారం, పిబ్బంది అన్నీ వుండికూడా అక్రమార్జన పరులను ప్రభుత్వ యంత్రాంగం పట్టుకొనలేకపోతున్నదంటే దానికి కారణం ఎక్కడున్నదో కనుగొనాలి. చెదురువాటుగా అక్కడొక వ్యక్తిపై, ఇక్కడొక వ్యక్తిపై దాడి జరిపి గుప్తధనాన్ని స్వాధీనం చేసుకోవడం జరుగుతున్నప్పటికి పెద్దగా ఫలితం లేకపోతున్నది. ఈ అవినీతిని అరికట్టడానికి ప్రభుత్వ యంత్రాంగం సామర్థ్యాన్ని కూడా పెంపొందించాలి. అవినీతి నిర్మూలనకు ఇప్పటికంటె కఠినమైన పద్ధతులను, చర్యలను అవలంబించాలి. అది జరగనంత కాలం మన ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తున్న ఈ గుప్తధనం సమస్య పరిష్కారం కావడం కష్టం.

కాకినాడ ఎన్. సి. సి. అధికారి రైలులో మృతి

భౌతికకాయం విజయవాడకు చేరవేత

("ఆంధ్రజ్యోతి" వార్త)

విజయవాడ, జూన్ 2— కాకినాడలో బ్రిగేడ్ విభాగం ఎన్.సి.సి. గ్రూప్ కమాండర్ శ్రీ ఆర్. ఎస్. మెహతా వీర్యహారా.మద్రాసు మెయిల్‌లో ప్రయాణిస్తుండగా విరిదనోజు, ఈదివల్లగూడెం స్టేషన్‌లమధ్య మరణించారు. 46 సంవత్సరాల వయస్సుగల శ్రీ మెహతా సేవని విశ్రాంతి కేంద్రమయిన నైనిటాల్‌కు కాకినాడ నుంచి బదిలీఅయి వెడుతుండగా దారిలో చనిపోయారు. హృద్రోగంవల్ల మరణించారని కొందరంటున్నారు. అయితే వడగాడ్పులకు గురిఅయి అకస్మాత్తు బాధారని. అయనతోపాటు ప్రయాణం చేస్తున్న లెఫ్టినెంట్ జి. పి. సింగ్‌కు తల త్రిప్పివట్టుగాను, అలసట, అస్వస్థతగా వున్నట్టుగా తెలిపారట. ఏదైనా వైద్యసహాయం అందించేలోపుగా అయన మరణించారు.

కాకినాడలో హౌరా మద్రాసు మెయిల్ మద్రాసు పెట్టెలో నిన్న మధ్యాహ్నం 1.30 గంటలకు అయన ఎక్కినప్పుడు ఉష్ణోగ్రత 118 డిగ్రీలున్నదని. రాజమండ్రి వద్ద 118 డిగ్రీలున్నదని, ఆ ప్రాంతం అంతటా వడగాలులు తీవ్రంగా వీస్తున్నవని తోటి ప్రయాణీకులద్వారా తెలియ వచ్చింది.

దండిమీదట్లో వున్న శ్రీ మెహతా తల్లి దండ్రులకు తెలియజేశారు.

శ్రీ మెహతా లౌకికదేహాన్ని విజయవాడకు మెయిల్‌లో తీసుకొచ్చారు. దానిని విజయవాడ ఎన్. సి. సి. అధికారులు మేజర్ శ్రీ ఎస్. శ్రీనివాసరావు ప్రభృతులకు అప్పగించారు. స్థానిక ప్రభుత్వం అనుమతిలో లౌకిక దేహాన్ని వుంచారు. అంత్యక్రియలు జరపడం గురించి, నౌకాదళం ప్రధాన కార్యాలయం నుంచి అదేశాలకై ఎన్. సి. సి. అధికారులు వేచివున్నారు.

ఢిల్లీలో శ్రీరామ్‌ధ్యాని మృతి

కేంద్ర ఆరోగ్యమంత్రిత్వ శాఖ కార్యదర్శి

న్యూఢిల్లీ, జూన్ 2 — కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ ఆర్. కె. రామ్‌ధ్యాని రక్త ప్రసారంలో లోపంవల్ల మొన్న రాత్రి ఇక్కడ మరణించారు.

శ్రీ రామ్‌ధ్యాని లౌకిక దేహానికి ఇక్కడ నూతనంగా నెలకొల్పిన విద్యుచ్ఛక్తి అంత్యక్రియలశాలలో నిన్న అంత్యక్రియలు జరిపారు.

ఈ అంత్యక్రియలకు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ సుశీలానయ్యర్, కేంద్ర ప్రభుత్వోద్యోగులు, శ్రీ రామ్‌ధ్యాని స్నేహితులు హాజరయారు.

నిన్న ఉదయం ప్రధాని శ్రీ శాస్త్రి, డాక్టర్ సుశీలానయ్యర్, పునరావాస శాఖమంత్రి శ్రీ మహావీర్‌త్యాగి, ఆరోగ్యశాఖ ఉపమంత్రి శ్రీ పి. ఎస్. నాస్కర్‌లు శ్రీ రామ్‌ధ్యాని గృహానికి వెళ్ళారు.

రాష్ట్రపతి రాధాకృష్ణన్, ఉపరాష్ట్రపతి జాకీర్‌హుస్సేన్ వివిధ సంస్థలు, ప్రభుత్వ శాఖల తరపున శ్రీ రామ్‌ధ్యాని లౌకికదేహానికి పుష్పాంజలి వర్షించివచ్చారు.

శ్రీ రామ్‌ధ్యానిమృతికి పంజాబ్ ముఖ్యమంత్రి కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ కార్యాలయానికి నిన్న సూచనేశారు.

ఇండియాతో యుద్ధాన్ని పాకిస్తాన్ కోరడంలేదట

ఈ విషయాన్ని తాము పలుసార్లు స్పష్టం చేశామని అయూబ్‌ఖాన్ ధర్మపన్నాలు

రావల్పిండి, జూన్ 2—

తాను యుద్ధాన్ని కోరడంలేదని పాకిస్తాన్ పలుసార్లు స్పష్టం చేసినదని ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ నిన్న చెప్పారు. ఇండియా, పాకిస్తాన్ వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలు యుద్ధానికి దిగడం నష్టదాయకం కాగలదని, దాన్ని భరించే స్థితిలో ఈ దేశాలు లేవని ఆయన అన్నారు.

నెలవారి రేడియో ప్రసంగంలో అయన పై విధంగా అన్నారు. పాకిస్తాన్ యుద్ధాన్ని గర్హిస్తున్న దంటే దాని భావం తన భూభాగంపై దాడి జరిగిన పక్షంలో దాన్ని పరిరక్షించుకొనబోమని కాదని అయన అన్నారు.

ప్రెసిడెంట్ అయూబ్ తన ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు:

"మాపై యుద్ధాన్ని బలవంతంగా రుద్దిన పక్షంలో మా సేనలు దాన్ని సమర్థంగా ఎదుర్కొన గలవన్న విశ్వాసం నాకు వుంది."

రాజ్ అఫ్ కచ్‌లో ప్రస్తుతం వాస్తవంగా యుద్ధ విరమణ అమలులో వున్నదని, అయితే తూర్పు, పశ్చిమ పాకిస్తాన్ సరిహద్దుల వెంబడి ఇండియా తన సేనలను సమీకరించినదని అయూబ్ అన్నారు.

పాకిస్తాన్‌పై దాడి చేయాలన్న ఇండియా లక్ష్యం దృష్ట్యా పాకిస్తాన్ కూడా అందుకు తగు జాగరూక చర్యలు తీసికొనవలసి వచ్చిందని. దాని ఫలితంగానే ఉద్రిక్త వాతావరణంలో రెండు దేశాల సేనలు సరిహద్దులలో వున్నవని అయన అన్నారు.

బ్రిటిష్ ప్రధాని హెరాల్డు విల్సన్ మధ్యవర్తిత్వ ప్రతిపాదనవల్ల అయన హర్షం వెలిబుచ్చారు.

బ్రిటిష్ ప్రధాని కృషి ఫలించి ఈ సమస్యకు అర్థవంతమైన పరిష్కారం జరగగలదని తాను ఆశిస్తున్నవని అయన అన్నారు.

రాజ్ అఫ్ కచ్‌లో సంఘర్షణ వ్యాప్తి కలగడమేకాని వ్యాప్తి కాదని అయన చెప్పారు. అసలు లోగడ్డ నిర్ధారించిన పద్ధతుల మాత్రమే ఇండియా, పాకిస్తాన్ మధ్య శాశ్వత పరిష్కారం సాధ్యపడగలదని అయూబ్‌ఖాన్ చెప్పారు.

ఎవరెస్టుపై భారతీయ విజయం

స్మారకార్థం ప్రత్యేక తపాలాబిళ్ళ త్వరలో విడుదల

న్యూఢిల్లీ, జూన్ 2—భారతీయ బృందం ఎవరెస్టు శిఖరాన్ని నాలుగుసార్లు అధిరోహించిన ప్రపంచ రికార్డు స్థాపించినందుకు ఈ సంవత్సర స్మారకార్థం ప్రత్యేక తపాలా బిళ్ళలను విడుదల చేయడానికి తంతి, తపాలా శాఖవారు నిశ్చయించారు.

ఈ ప్రత్యేక తపాలా బిళ్ళ త్వరలో విడుదల కాగలదని తెలుస్తున్నది.

ఎవరెస్టు శిఖరాన్ని నాలుగు సార్లు అధిరోహించిన భారతీయ శిఖరాధిరోహణ బృందం ఈ నెల 23వ తేదీన ఇక్కడకు రాగలదని తెలియవచ్చింది.

ఈ బృందం జూన్ మూడవ తేదీకి థియాంగ్‌బోచే చేరుకుని అక్కడ నుంచి అరవ తేదీకి బనేపా వెడుతుంది. అక్కడ నుంచి ఇద్దరు ఎళ్ళి ఇద్దరు నుంచి ఢిల్లీ చేస్తుంది.

హిమాలయ పర్వతారోహణ శిక్షణ సంస్థలో ఇన్‌స్ట్రక్టర్‌గా పని చేస్తున్న నవాంగ్ గొంబును, ఈ సంస్థ డిప్యూటీ డైరెక్టరుగా ప్రమోట్ చేశారు.

నవాంగ్ గొంబు ఎవరెస్టు శిఖరాన్ని రెండు సార్లు అధిరోహించాడు. ప్రపంచంలో ఎవరెస్టును రెండు సార్లు అధిరోహించిన వారిలో గొంబు ప్రథముడు.

ఈ సంస్థకు ప్రధాన మంత్రి అధ్యక్షుడు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి ఉపాధ్యక్షుడు.

ఆధునిక పద్ధతులలో 50 ఉపాధ్యాయ శిక్షణ సంస్థలు

నెలకొల్పాలని జాతీయ విద్యా పరిశోధన, శిక్షణమండలి తీర్మానం

న్యూఢిల్లీ, జూన్ 2— సైన్స్, గణిత శాస్త్రాలలో ప్రస్తుతం నుశిక్షితులైన ఉపాధ్యాయుల సంఖ్య కొరతగా వున్నందువల్ల ఆధునిక పద్ధతులలో 50 ఉపాధ్యాయ శిక్షణ సంస్థలను నెలకొల్పాలన్న ప్రతిపాదనను జాతీయ విద్యాపరిశోధన, శిక్షణమండలి కార్యవర్గం ఆమోదించింది.

ఈ మండలి కార్యవర్గం కేంద్ర విద్యామంత్రి శ్రీ ఎమ్. సి. చాగ్లా అధ్యక్షతన నిన్న ఇక్కడ సమావేశమైంది.

సైన్స్, గణిత శాస్త్రాలలో ఈ శిక్షణ సంస్థలు మొదటి డిగ్రీస్థాయిలో నాణ్యతగల ఇంటిగ్రేటెడ్ కోర్సులను నిర్వహిస్తాయి. ప్రస్తుతం మనదేశంలో వున్న 280 ప్రెయివింగ్ కళాశాలలనుంచి ప్రాంతీయ ప్రాతిపదికపై వీటిని ఎన్నిక చేస్తారు.

ప్రతి ప్రెయివింగ్ కాలేజి కొత్త కోర్సులలో 200 మంది అభ్యర్థులను చేర్చుకొంటుంది.

దీనికి తోడుగా, సైన్స్, గణితశాస్త్రాలలో పై పద్ధతులలో ఎన్నికచేసిన 20 యూనివర్శిటీలలో నాణ్యతగల ఇంటిగ్రేటెడ్ కోర్సులను ప్రవేశ పెడతారు.

ఈ పథకాలు పదుర్థ ప్రణాళిక కాలంలో పూర్తిగా అమలు జరిగినప్పుడు ఏటా సైన్స్, గణిత శాస్త్రాలలో నుశిక్షితులైన అరువేల మంది ఉపాధ్యాయులు లభ్యం కాగలరని భావిస్తున్నారు.

బీహార్‌లో గవర్నమెంటు డాక్టర్ల రాజీనామాలు

పాట్నా, జూన్ 2— బీహార్ ఆరోగ్య శాఖోద్యోగుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ మధుసూదనదాస్ నిన్న 1400 మంది డాక్టర్లు రాజీనామా లేఖలను ఆరోగ్య శాఖకు అందజేశారు.

రాజీనామాచేసిన ఆరోగ్య శాఖోద్యోగులలో 100 మంది లేడీ డాక్టర్లుకూడా వున్నారు. వీరి రాజీనామాలు జూలై ఒకటవ తేదీనుంచి అమలులోకి వస్తాయి.

జీతభత్యాలను హెచ్చింపచాలని, ఉద్యోగ సంబంధసమస్యలు పరిష్కరించాలని డాక్టర్లు కోరుతున్నారు.

బీహార్ ఆరోగ్య శాఖోద్యోగుల సంఘం విడుదలచేసిన ప్రకటనలో డాక్టర్లు రాజీనామాలు సమర్పించారు. ఈ సంఘంలో సుమారు 1200 మంది సభ్యులు వున్నారు.

ప్రభుత్వోద్యోగుల విధులు

హైదరాబాద్‌లో శ్రీ ఓ. పుల్లారెడ్డి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 2— ప్రభుత్వోద్యోగికి రాజకీయ అభినేతకోగల సంబంధాన్ని రక్షణ మంత్రిత్వ శాఖ మాజీ కార్యదర్శి శ్రీ ఓ. పుల్లారెడ్డి ఇటీవల ఇక్కడ వివరించారు. "సంక్షేమ రాజ్యంలో సివిల్ సర్వీసు" అన్న విషయంపై అయన ప్రసంగించారు ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ ప్రాంతీయ శాఖ వారి ఆధ్వర్యాన పై సమావేశం ఏర్పాటయింది.

ప్రజాస్వామ్య పద్ధతిలో రాజకీయ అభినేత విధానాన్ని రూపొందిస్తారని ప్రభుత్వోద్యోగి దానిని అమలు పరచాలని అయన చెప్పారు. తీసుకున్న నిర్ణయంపై ప్రభుత్వోద్యోగి తన అభిప్రాయాలను తెలియ జేయవచ్చునని, అ నిర్ణయాన్ని నిదేయతతో అమలుపరచడమే కర్తవ్యమని అయన అన్నారు.

స్వాతంత్ర్యానికి ముందు ప్రభుత్వోద్యోగులు పరిపాలించడం ద్వారా సేవచేసేవారని, స్వాతంత్ర్యా నంతరం సేవ చేయడం ద్వారా పరిపాలిస్తున్నారని శ్రీ పుల్లారెడ్డి వివరించారు.

నమస్థులయిన రాజకీయ నేతల నాయకత్వంలో ప్రజాస్వామ్యం పరిఢిల్లగల దన్నారు.

స్వాతంత్ర్యానంతరం ప్రభుత్వోద్యోగి అనేకమయిన కార్యక్రమాలను నిర్వహించవలసి వస్తున్నదన్నారు. 1947 కు ముందు నిర్వహించని కార్యక్రమాలు ఇందులో చాలా వున్నాయని అయన చెప్పారు.

స్వతంత్రంగా స్వేచ్ఛగా వ్రాయడానికి మాట్లాడడానికి ప్రభుత్వోద్యోగులను ప్రోత్సాహపరచక పోవడంచేత రాష్ట్రానికి తాము చేయగలిగినదంతా వారు చేయలేక పోతున్నారన్న అభిప్రాయం తనకు గలదన్నారు.

రాజకీయ అభినేత కు స్వతంత్రమైన బలహీనతప్రభుత్వోద్యోగి ఇవ్వవచ్చునన్నారు. దానిని అంగీకరించడమా లేదా అన్నది అయన విధి అని శ్రీ పుల్లారెడ్డి చెప్పారు.

రాజకీయ అభినేత అనుకున్నదంతా వ్రాయమని ప్రభుత్వోద్యోగిని కోరరు. ప్రభుత్వోద్యోగికూడా అంగీకరించరాదు.

పొగాకు వాణిజ్యాభివృద్ధి

—కేంద్ర ప్రభుత్వం కమిటీ సూచనలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 2—

పొగాకు వాణిజ్యాన్ని నిర్వహించే వివిధ సంస్థల కార్యకలాపాలను సమన్వయపరచే నిమిత్తం రాష్ట్ర స్థాయిని ఒక కమిటీని ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నియమించిన అడ్-హాక్ కమిటీ సిఫారసు చేసింది.

వర్జీనియా పొగాకు మార్కెటింగ్ అవకాశాల పరిశీలనకై కేంద్ర ప్రభుత్వం అడ్-హాక్ కమిటీని నియమించింది. ఆ కమిటీవారు పొగాకు వాణిజ్యాభివృద్ధికి పెక్కు సూచనలు చేశారు.

ప్రభుత్వ వాణిజ్య సంస్థ అధ్యక్షుడు శ్రీ బి. పి. పటేల్ మార్గదర్శకత్వాన అడ్-హాక్ కమిటీవారు గుంటూరు, రాష్ట్రంలోని ఇతర ప్రధానమైన పొగాకు ఉత్పత్తి కేంద్రాలను సందర్శించారు.

చవటి నేలలలో వర్జీనియా పొగాకు సాగును వీలైనంత వరకు క్రమంగా తగ్గించాలని ఈ కమిటీవారు సిఫారసు చేశారు.

విదేశాలకు ఎగుమతిచేసే పొగాకు నాణ్యమైనదిగా వుండేటట్టు చూడ్డానికి ఈ చర్య అవసరమని వారు అభిప్రాయపడ్డారు.

పొగాకు నాణ్యాన్ని, దిగుబడిని పెంచడానికి ఉపయోగపడగల హైబ్రిడ్ విత్తనాలు, హైబ్రిడ్ మీటర్లువంటి యంత్రాలను, వాటి పరికరాలను ప్రభుత్వ వాణిజ్య సంస్థద్వారా దిగుమతి చేసికొని, పొగాకు ఉత్పత్తిదారులకు సప్లయి చేయవచ్చునని కూడా వారు సూచించారు.

పొగాకు ఉత్పత్తిదారుల, వర్తకుల ప్రయోజనార్థం విదేశాలలో పొగాకు ఉత్పత్తి గిరాకీకి, ధరలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి క్రోడీకరించే నిమిత్తం ఎగుమతుల అభివృద్ధి మండలివారు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలని అడ్-హాక్ కమిటీ సిఫారసు చేసింది.

పొగాకు విత్తనాలపై పరిపతి పొదుపుల కల్పనకు ప్రస్తుతం అమలులోవున్న కనిష్ఠపరిమితిని తగ్గించవలసిన పరిస్థితులు ఏర్పడినట్లయితే రిజర్వుబ్యాంకులకు కమిటీ సూచించింది.

విదేశాలలో ఇండియా పొగాకు గురించి విస్తృత ప్రచారం జరపాలని కూడా అది సలహా విచ్చింది.

ఒంగోలులోని గుంటూరు జిల్లా పొగాకు ఉత్పత్తిదారుల కూరిగర్ల సహకార సంఘం కార్యకలాపాలను ఆ జిల్లాలోని ఇతర కేంద్రాలకు విస్తరింపజేయవచ్చునని కమిటీ సూచించింది.

అమెరికా విశ్వవిద్యాలయం వైస్-చాన్సలర్ నవాల్ అరియవార్‌సింగ్ జూన్ మధ్యలో తిరిగిరావడంతోనే పదవీబాధ్యతలను స్వీకరిస్తారని న్యూఢిల్లీ వార్త.

సంస్కృతీ సంబంధాలు

గుంటూరులో శ్రీ రఘురామయ్య వివరణ

గుంటూరు, జూన్ 2— ఎ. పి. కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ జె. పౌల్ అధ్యక్షతన అంతర్జాతీయ సాంస్కృతిక అకాడమీ సమావేశం ఇటీవల ఇక్కడ జరిగింది. భౌతిక సంపద ఎంతఉన్నా, సంస్కృతి లేకపోతే అది వృథాయేనని ఆర్నాల్డు భావించాడని శ్రీ పౌల్ అన్నారు.

ఈ సమావేశంలో కేంద్ర వమ్మయి శాఖ మంత్రి శ్రీ కె. రఘురామయ్యకు స్వాగత పత్రం సమర్పించారు. స్వాతంత్ర్యానికి సమాధానమిస్తూ, వివిధ జాతులమధ్య సాంస్కృతిక సంబంధాలు పెంపొందాలని, అందువల్ల కాంతికి భంగకరంగా ఉన్న ఉద్రిక్తతలు తొలగగలవని శ్రీ రఘురామయ్య అన్నారు మానవులలోవున్న అసూయ, ద్వేషం మొదలైనవాటిని తొలగించడానికి కృషి చేయవలసిన సమయం ఇదేనంటూ, అకాడమీ చేసే కృషికి తాను తోడ్పడగలనన్నారు.

అకాడమీ అదర్శాలను శ్రీ బి. ప్రసాదరావు వివరించారు. వివిధ జాతుల మధ్య సత్సంబంధాలను పెంపొందించడమే అకాడమీ లక్ష్యమని అయన అన్నారు.

శ్రీ జె. అయ వందన సమర్పణ చేశారు.

పంజాబ్ మంత్రివర్గ విస్తరణ సమస్య

న్యూఢిల్లీ, జూన్ 2— పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీరామ్‌కిషన్, హోం మంత్రి శ్రీ దర్బారాసింగ్ నిన్న రాష్ట్ర మంత్రివర్గ విస్తరణపై సంప్రతింపులు కొనసాగించారు.

ఈ చర్చలు ఇంకా పూర్తికాలేదు. అవి నేడు కొనసాగుతాయి.

తన మంత్రివర్గంలో కొత్తగా చేర్చుకునే నిమిత్తం మంత్రులు, ఉపమంత్రులు జాబితాను శ్రీ రామ్‌కిషన్ నేడు కాంగ్రెస్ అధ్యక్షునికి అందజేస్తారని భావిస్తున్నారు.

భాషా సమస్య

(1 వ పేజీ తరువాయి)

వర్క వట్టులలో భాషా సమస్యపై ఈ సమావేశంలో గైకొనవలసిన వైఖరిని గురించి చర్చించారు.

వర్కింగ్ కమిటీ సమావేశంలో భాషా సమస్యపై పి. శాఖి ప్రాయం గురించి ముందుగా ప్రధాని శ్రీ శాస్త్రి ద్వారా వెల్లడయినది, పత్రికా ప్రతినిధులు ప్రధానికి కలసుకొనగా "సమస్య స్నేహపూర్వకంగా పరిష్కరించబడుతుంది" అని అయన అన్నారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. కామరాజ్ పత్రికలవారితో మాట్లాడుతూ, భాషా సమస్యపై ఏకగ్రీవాభిప్రాయంతో పరిష్కార మార్గం కనుగొనడం జరుగుతుందని అన్నారు. భాషాసమస్యపై అభిప్రాయం భేదాలు నిన్నటి సమావేశంలో లేవని అయన అన్నారు.

విశ్వవిద్యాలయాల స్థాయిలో ప్రాంతీయ భాషను బోధన భాషగా చేయు ప్రతిపాదనను కమిటీ చర్చించినది. అయితే ఈ విషయంలో తన అభిప్రాయాన్ని తెలియజేయడానికి కేంద్ర విద్యా మంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా రేపటి సమావేశానికి ఆహ్వానించాలని సంగళవారంనాడు నిర్ణయించారు.

కేంద్రప్రభుత్వ సర్వీసు పరీక్షలలో ప్రాంతీయ భాషను వినియోగించాలనే ప్రతిపాదనపై సాధారణ ఒప్పందం వున్నప్పటికి, కేంద్ర పబ్లిక్ సర్వీసు పరీక్షలలో ఒకటి హిందీలోను, మరొకటి ఇంగ్లీషులోను నిర్వహించగా ప్రశ్నాపత్రం వుండాలని అధిక సంఖ్యాక వర్కింగ్ కమిటీ సభ్యుల అభిప్రాయం వ్యక్తపరచారు.

శ్రీ కామరాజ్ పత్రికలవారితో మాట్లాడుతూ, భాషా సమస్యపై తీర్మానం రూపొందించడానికి ఎట్టి ఉపసంహారాన్ని నియమించలేదని చెప్పారు.

భాషా సమస్యకు సంబంధించిన అన్ని అంశాలను, దృక్పథాలను కాంగ్రెసు వర్కింగ్ కమిటీ చర్చించినదని శ్రీ కామరాజ్ తెలిపారు. చర్చించిన అంశాలలో నెహ్రూ హామీలను పొందపరుస్తూ అధికార భాషాచట్టానికి సవరణ తీసుకురావడం కేంద్ర పబ్లిక్ సర్వీసు పరీక్షలలో ప్రాంతీయ భాషలను వినియోగించడం, కేంద్రం ఉద్యోగులలో రాష్ట్రాలకు కోటాలను రిజర్వు చేయడం మున్నగు విషయాలు వున్నాయని కాంగ్రెసు అధ్యక్షుడు తెలిపారు.

దక్షిణాది రాష్ట్రాలవారు హిందీని అధికార భాషగా వినియోగించడంలో ఎదుర్కొనవలసి వచ్చే చిక్కులను మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి. పి. మిశ్రా అవగాహన చేసుకున్నారని. అధికార భాషాచట్టానికి సవరణ తీసుకురావాలనే ప్రతిపాదనను అయన సమర్థిస్తూ ఇంగ్లీషుతోపాటు హిందీని క్రమానుగతంగా ప్రవేశపెట్టాలని కోరుతూ వివరణ కావాలని అన్నారని తెలుస్తున్నది.

అధికార భాషాచట్టం సవరణ విదేశంలో ద్విభాష అమలులో వుండగలదని, అయితే వాస్తవంగా ఆచరణలో ఇంగ్లీషు అధికార భాషగా వుండిపోగలదని అయన అన్నారు. ఈ పరిస్థితి శాశ్వతంగా లేకపోయినప్పటికి కనీసం సుదూర భవిష్యత్తు వరకు వుండగలదే భయపందేహాలను వ్యక్తపరచారు.

కేంద్ర పబ్లిక్ సర్వీసు పరీక్షలను అన్ని ప్రాంతీయ భాషలలో నిర్వహించడం సాధ్యపడని పక్షంలో, పరీక్షలను హిందీ, ఇంగ్లీషులలో జరపాలని అయన సూచించారు. శ్రీ మిశ్రా అభిప్రాయాలను మహారాష్ట్ర గుజరాత్, రాజస్థాన్ సమర్థించినట్లు తెలుస్తున్నది

కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులలోని హిందీయేతరుల కక్షిణలను పదోన్నతి ఏర్పాటు చేయడం గురించి అసంపూర్తిగా చర్చించారు.

అధికార భాషాచట్టానికి ముసాయిదా సవరణను రూపొందించిన మంత్రివర్గం ఉపసంఘం, హిందీయేతర కేంద్ర ప్రభుత్వోద్యోగులకు రక్షణలను అవట్టంకిందరూపొందించే విభజనలద్వారా కల్పించవచ్చునని సూచించడం జరిగింది. అయితే దీనివల్ల చట్టంలోనే పొందుపరచాలని మద్రాసు ముఖ్యమంత్రి, మరికొందరు సూచించారు.

మంత్రివర్గ ఉపసంఘం సూచించిన ముసాయిదా ప్రాతిపదికపై అధికార భాషా చట్టానికి సవరణలు ఆదరపడి వుంటాయి. మద్రాసు, పశ్చిమ బెంగాల్ శ్రీ ఎస్. కె. పాటిల్ సూచించిన సవరణలను సమన్వయపరచి ముసాయిదా సూచనలను రూపొందించాలి. దాని సమగ్రతను "దీర్ఘకాలిక ద్విభాషా" విధానం కొనసాగుతుంది. ఇప్పుడు ప్రవేశపెట్టి వంకల్పించిన సవరణ రీత్యా, హిందీని ఏకైక జాతీయ అధికార భాషగా చేయడానికి అన్ని రాష్ట్రాలు అంగీకరించేంతవరకు ఇంగ్లీషు అసోసియేట్ భాషగా కొనసాగుతుంది అని స్పష్టంగా పేర్కొనడం జరుగుతుంది.

హిందీయేతర రాష్ట్రాలు హిందీ రాష్ట్రాలతోను, కేంద్రంతోను తమ వ్యవహారాలను ఇంగ్లీషులో జరిపే హక్కును సవరణలో గుర్తించినట్లు తెలుస్తున్నది. హిందీ రాష్ట్రాలు కేంద్రంతో హిందీలో వ్యవహరించే హక్కును కూడా గుర్తించారు.

భాషా సమస్యకు సంబంధించిన ప్రధానమైన అంశాలను ప్రధాని శ్రీ శాస్త్రి కాంగ్రెసు కార్యవర్గం, ముఖ్యమంత్రుల సమావేశంలో వివరించారు. అధికార భాషాచట్టానికి సవరణల ప్రతిపాదన ప్రధానసమస్య అని అయన అన్నారు. దానితోపాటు భాషావిధానం ప్రకటనకు సంబంధించిన తీర్మానాన్ని పార్లమెంటులో ప్రతిపాదించడంకూడా ముఖ్యమైనదని అయన అన్నారు.

కేంద్ర ఉద్యోగులలో కోటా పద్ధతి

ప్రధాని శ్రీ శాస్త్రి కేంద్ర ఉద్యోగులలో కోటా పద్ధతిని ప్రస్తావించి, ఈ ప్రతిపాదనను జాతీయ దృక్పథంలో పరిశీలించడం జరిగిందని, దీనితోపాటు పరిపాలనా యంత్రాంగంలో సామర్థ్యం, ప్రతిభావంతులైన వారిని ఆకర్షించడం అనే దృక్పథం నుంచి కూడా ఆలోచించడం జరిగిందని, అయితే ఈ ప్రతిపాదనవల్ల కొన్ని చెడుఫలితాలు వున్నవని పరిశీలనలో తేలిందని అన్నారు.

ప్రధాని శ్రీ శాస్త్రి సూచనమేరకు 16 రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రి వర్గం ఉపసంఘం సిఫారసులకు సంబంధించిన వివిధ అంశాలపై అభిప్రాయాలను వ్యక్తపరచారు. అధికార భాషాచట్టాన్ని సవరించాలని వర్వత్రా అంగీకారం ఉదిరింది. భాషా చట్టం సవరణను త్వరితగతిని తీసుకురావాలని, భాషాసమస్యపై ఏకగ్రీవాభిప్రాయంతో పరిష్కార మార్గం కనుగొనడం జరుగుతుందని అన్నారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. కామరాజ్ పత్రికలవారితో మాట్లాడుతూ, భాషా సమస్యపై ఏకగ్రీవాభిప్రాయంతో పరిష్కార మార్గం కనుగొనడం జరుగుతుందని అన్నారు. భాషాసమస్యపై అభిప్రాయం భేదాలు నిన్నటి సమావేశంలో లేవని అయన అన్నారు.

విశ్వవిద్యాలయాల స్థాయిలో ప్రాంతీయ భాషను బోధన భాషగా చేయు ప్రతిపాదనను కమిటీ చర్చించినది. అయితే ఈ విషయంలో తన అభిప్రాయాన్ని తెలియజేయడానికి కేంద్ర విద్యా మంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా రేపటి సమావేశానికి ఆహ్వానించా

సాహిత్యవీథులు

భావకవుల ప్రణయోపాసన

ఎదలోపలి యెదలో, నె
క్కుదిరో, జీవిత రహస్య మార్గమ్ములలో,
కనలని కోరికలై నా
ప్రణయ బడబాగ్నులెల్ల పాట పాడియు వచ్చి,
—కృష్ణశాస్త్రి

భావకవుల ప్రేయసి యొక్కచో దివ్య, మనోహర్షకరి దివ్య దూర విలసితమైన సౌందర్యము నారాధించు ఉపాసకుల హృదయ కృత్యమను. అటువంటి సమూరమై, యనంతమై, ఇంద్రియాతీతమైన యేదో ముగ్ధ మోహన అక్షర సౌందర్య తత్త్వమును వారు మనోనిధుల నన్వేషించుకొందురు. వారి యన్వేషణము నేవచేలేని వెర్రి యన్వేషణము. దానికి బాహర ప్రయోజనములతో నిమిత్తము లేదు. "స్వాంతస్సుఖాయ' యన్నంత పరకే "యజ్ఞస్వాంతస్సుఖాయ' అన్నఅద్వైత లక్షణముతో గూడిన సౌందర్యారాధనము వారిది ఒక్కచో నైంద్రియ బాంధా వనిమిత్తమై కాన్పించినను, భావ కవుల ప్రణయము ముమ్మాటికి సమూరమైనది. ఊహా ప్రణయ మని భావించవచ్చును. ఆ ప్రేయసి భావ కవుల యూహయందే నిలిచి, వారిని సైతము వేధించునట్టిది. జీవిత రహస్య మార్గములలో పడలని కోరిక అది

"ఎవరోహో, ఈ వీణ
నెగసి, నీకనోలె కలిసి
నిజతురెవరో, మూగ కమణ
మోయలేని చూపులతో
—ఎవరోహో

ఎవరని ఈ రేయి విధుర
హృదయ మదర, వేయి చేయి
దాయలాడ వెనుదీకటి
పైగలతో నాకమ్ములు
రక్తమురల లాగికొందుకు.
—ఎవరోహో''
—శ్రీ కృష్ణశాస్త్రి

ఆ ప్రేయసి ఏకాంత రహో ప్రేయసి కవిస్వాంత నిధిని గూడి వూర్తగ పాడెక్కరించువట్టిది. ఆ ప్రేయసి యూహ లలో మాత్రమే నీడనోలె నిలుచును. వేయి చేయి దాయలాడ వెనుదీకటి పైగలతో వేధించును. ఇట్టి బాధనే భావకవుల గానమోహరించుకొన్నారు. ఇట్టి గీతముల మధురాన మధురమై దిట్టదిని వరించ నీలలేదని. "నీనియి అపూర్వ మధురక్తి పుక్కిలించుకొని, అర్థమ్ము కాని భావగీతమ్ములని," అపూర్వ మధురక్తి వాసికార్హ.

"అనుపమత్తున జైతన్య లోకము
అనందపరవళమై సాగియు,
సరిజేయుమో నిని, భగ్నవిపంచిక
సంధ్యల పాటకుఁ బువ్వెనము
కొల్యనిదీరన పూనుమువం దంచ
జంట విధంబున నీకుదుమ"
—అమని కిషా,
—శ్రీ తువ్వూరి రామిరెడ్డి

భగ్న నివంచికలు, భగ్న స్వప్నములు, భగ్న హృదయము, జీవనాంచలు, ఈ లోక ప్రాంగణములు, భావకవుల మనస్సులలోని నిరంతర నవ్యసౌందర్య గవేషణాభిలాషకు నివాసకులెత్తును. ఎన్నటికన్నదే పొరవళ్ళము. దేనినో చేతిక్కించుకొనవలెనని పరుగు లెత్తును. మృగతృష్ణవలె అనిపిషించుట. ఆ వాంఛ నంతటికీ భగ్నముగ భావించుట మరల ప్రయాణము కొల్యనదీరనపూరమున నీకుటకై యుబలాటము. ఆ కొల్యము సౌందర్యామృతుని మంది పమాస్వృతమగును.

"సొగసుకై
జీవితమెల్ల ధారవోసి
మండుకిమటలో, ఎత్తిన హస్తములతో
వెదకకొనవచుంటి నిత్యాంచలాలనెల్ల
నా కొరకై నా కొరకై రమ్ము
నా చెలి"
—ఉపాస
—శ్రీరామచంద్ర అప్పారావు.

సొగసుకై జీవిత మెల్ల ధారవోసి" నిత్యాంచలములను వెదకకొనుటయే జీవిత సార్థక్యము.

భావకవికి ప్రకృతి మందిరమే సర్వవిధ సౌందర్యము కూడ ద్యోతమానమగును.

"గలికో వింతభావాల కదలుచున్నవి
ఆ తెలిమెయిళ్ళ విరజాజి పూందారి
అద్భుతల మనకి నీడఁగ నడచుకొనుచు
చిమ్మల గులాబిపేళ్ళతో
నా యెదుట
నేమొ గీయుచున్నాడు"
—ఉపాస
—శ్రీరామచంద్ర అప్పారావు.

గాలి కదలికలలో గూడ భావకవులకేదో అంతర్విప్రేరణ కలుగును. "తెలిమెయిళ్ళ విరజాజిపూందారిలో "అద్భుతల" వారి కగు వింతుడు. అద్భుతల దివ్యకాంతలు. మానవ కాంతలందించలేని, ప్రణయామృతాని వారు దివ్యకాంతలయందు ప్రాప్తించునేమో యని యూహించిరాడు. అందుచేత భావ కవుల ప్రేయసి దివ్యప్రేయసియైనను, మర్త్యాకృతి యైనను ఇదమిత్థమని తెల్పి చెప్పలేని ఊహా సుందరియే గాని మరొండుగాదు.

నా వసంత విలాసినీ, విష
లలిత కేళని, అనలలోదని,
నా కళ సౌందర్యవాహిని,
నా కలల రాణి,
—ఉపాస
—శ్రీ రామచంద్ర అప్పారావు

"వసంతవిలాసిని ప్రకృతి సౌందర్యమును తమదిగా నొనర్చుకొను ప్రయత్నము. విశ్వలలితశేని "అనిలోదని" యనుటచేత యోగ మాయాక్షణి దేవియైన, చిదానంద లితియైన సౌందర్య అపారియైన దేవతా తత్త్వము భావించుము. నా కళ సౌందర్యవాహిని యనుటచేత మానవ ప్రకృతిగతమైన పృథనాత్మక సౌందర్య భావము గోచరించును.

"నా కలల రాణి" శేవల వ్యక్తిగతరాజ్ఞి కూడ యగుచున్నది. తీవ్రాతి తీవ్ర మనో ద్వేగము భావకవుల యూహాప్రణయ కవిత లలో వలముకొని యుండును.

శ్రీ

అరిపిరాల విశ్వం

ఊహాపై యూహాలల లట్లు అల్లియెగసి ఉతలాగిందునా లోల హృదయ నౌక చెలియరో, తీరమన్నది చేరగఁదా ? మునిగిపోవు నీ ప్రళయంపు ముంపులోన
—వృదాన్వేషణము
—శ్రీ బసవరాజు.

ఊహా, వాస్తవ రూపమును దరించుట నందేహాస్పదమన్న విషయం భావ కవులకు తెలియును. "హృదయ నౌక చెలియరో తీరమన్నది చేర గఁదా" యన్న ప్రశ్న ఆత్మకత నందేహమునకే విశ్వాం. తీరము లేని వట్టి యుద్వేగపు టన్వేషణము వారిది.

వారి యందలి తీవ్ర సౌందర్యాన్వేషణా తత్త్వమును మాత్రం శంకింపవలని కాదిది. సౌందర్యమని యొప్పుకొనుటలోనే బాలవర కది ప్రయోజనాతీత స్థితిని పొందును. మరల నూహా సౌందర్యము తద్గగ్రహణయమున భాషార ప్రయోజనములను వెతుకబూనుట విప్రయోజనము. వారు శుద్ధకళా వాదులని నిశ్చయించుకొనుట సమంజసము

"జీవితమున కంటా అది
చెలువపు ఇగ్గేమో
పరమ ప్రేమకు చిహ్నమై తెలి
వెన్నెల కాంతుల
నన్నవు తళుకేమో"
— స్నేహలతి
—శ్రీమతి విశ్వసుందరమ్మ.

ఊహా ప్రణయము చేతనమ్రరూపకలుగిన కవయిత్రులు కూడ లేకపోలేదు. వారి యూహాప్రణయ గత సౌందర్యము జీవితమున కంటా అది చెలువపు విగ్గేమో లేక అది పరమ ప్రేమకు చిహ్నమైనదో తాళ రెండును గూడ భావచ్ఛన్నమే మో

ఊహా ప్రేయసి సాన్నిధ్యమున పెదకు కొనువారమన్నపోలవని ప్రదేశము ఇందవు.

అనంత ప్రకృతిలోని యనంతాకములన్నింటి వారి యన్వేషణము సాగుచునే యుండును అది వట్టిదని తేలిపోయినను క్రొత్తన్నమ్ము లను సృష్టించుకొనక మానరు వారు.

"ఒకవేరి తీయనా ఐదువు లొత్తగ
జీవితమంత కృంగి, పేరొక పరితేలి పిలా
ఏటలో ఎటకో జఱదాల దాటి, తారకల
నిళాల నీలపథరాజులనెల్ల పతిక్రమించి
పోయి, కలియు, సోలిపోరి, చెదలేటి
తుషారపు వ్వన్నరాయలవో"
—అమె పాట.
— శ్రీ కృష్ణశాస్త్రి

ఎవరో యూహా ప్రేయసిపాట పాడి వట్లయి, వలపరించుకొనుచు, చదలేటి యందు వ్వన్నరాయల గిలపిలోపు వంతటి యున్మత్త ఎదికుల భావకవులు. అట్టి యున్మత్తతలో స్వేచ్ఛకు. వ్యక్తివాదమునకి పూజాస్థానము. దానిని కాదన్నలోకమును వారు లెక్కచేయరు. వారు ప్రేమ స్వతంత్రులు. వారందరు మానవాద్యగుణ సౌందర్య యాత్రలో.

"తర తరమ్ముల ప్రేమ స్వతంత్రులరుగు
దారి బోయెడి మానవాద్వగులు. మనల
పరిహసించెడు పాడు ప్రపంచమునకె
పారవేయుము నీ యలంకార భరము
—యాత్ర
—శ్రీవేదుల

"పరిహసించెడు ప్రపంచముతో" వారికి పొత్తులేకు. అవగా తమ యూహ తమదే వాస్తవ పరిధులకరి దిగినాయు. అట్టి ప్రయత్నమును భావ కవు లొనర్చరు. మూర్ధన్యాల శృంఖలమ్ముల విదల్చి, వటవు కొగిటిలో కరిగిపోవుటయే వారిధ్యేయము. ప్రేమ స్వతంత్రత కొరకు వారు పంచదాయ విరహమునకైనా వెనుదీయని పురోగాములు ప్రేమ స్వతంత్రత—యొక్కచో భయంకర కాముకత్వమువరకు దిగజారి పోయినను పోవచ్చును. స్వర్గమై మిగిలి పోయినను పోవచ్చును.

"నే భయంకర కాముకుండ,
నా కళల చితిని
కన్యకలు నెన్నుకలె కరిగిపోవుకుడు.
—రక్తవిహారము
—శ్రీరామచంద్ర అప్పారావు

దగ్ధవాంఛలన్నియు. భయంకరముగ విజృంభించి. ఊహాప్రేయసి యాదర్శ ప్రేమకుండి క్రిందకు దిగజారి, కేవల పాశవిక సంయోగ వాంఛగ గూడ మారవచ్చును.

ఎంతది ప్రభావమే లేనిదే విధాన
భక్యదివ్యమహా వ్యరూపంబు దాల్చి,
దేవి, ఆత్మాభిమానాని, నతి స్వతంత్రు
డేసికొన్నావు విచిత్రమొకవ.
—విచిత్రము
—శ్రీ శివశంకర శాస్త్రి.

దివ్యప్రేయసీ ప్రభావ గరిమవలన భావ కవులాత్మవిమానులని స్వరంత్రులుగనుచిరి ఊహాప్రణయ యాత్రవలన వ్యక్తిత్వములో గలుగు మార్పులు గమనార్హము. మస్థాపితమైన వంధనాధార ఔరవశిమతో మొదలైనవి యాత్మాభిమానము, స్వతంత్రతలు కూడ పారికల్పిస్తాని.

అదర్శ పవిత్ర ప్రణయారాధనమున కాలంబమైన మనః ప్రవృత్తులు కూడ నూహాప్రణయ కవితలంతు కలవు.

"ఆమె నవనీత హృదయ, నా యంతరంగ
శాంతిదేవత, అనవతంతరాళ
పాలితాత్మ్యం. ప్రేమ జీవన విధాత
కైకిగిగ, నా తపః కల్పవల్లి"
—అశాతవ,
—వేదుల

కవుల "యంతరంగ శాంతి దేవతగా' "తపఃకల్పవల్లి' గా నూహా ప్రేయసీ సమర్పనము జరిగిన్న భావులు కూడ కలవు. అట్టి ప్రణయమును ఆదర్శ ప్రేమయని యనవచ్చును.

"మాత్సు రానేక పుణ్య జన్మముల సంచి, జాహ్నవీస్వర్వపుసు, సుధాస్వాపమూర్తి వైన, నీ దివ్య సాన్నిధ్యమందు కొంటె బుదమికిన్నోవ్వగ్గమున కొక్కముది రచించి
—పల్లకుతి.
—నాయని.

దివ్యప్రేమ తమస్సు పూనేక జన్మముల నుండి లభించిన యుత్తమ సంస్కారముగ భావించి. యర్థించిన ప్రేమ పూజాఫలలో శ్రీ నాయని వారొకరు. అట్టి యూహాప్రణయ దేవత దివ్యసాన్నిధ్యమునందు, పుడమియ స్వర్గమును గనిపిలోవును. అట్టి యమ యూరి దివ్యాదివ్యతల సమ్మేళన రూపము,

"అదుముకొన్న నీ తలపుల
చిపికిరాణ హృదయ సుమము"
నీకలేమ రేకలుమ,
నీకలేమ పుష్పాదినీ,
మరచిపోవలోకె బాల,
మరచిపోవకె"
—ఒఱ్ఱజ్జ
శ్రీ బాపిరాజు.

బాపిరాజుగారి ఆరాధ్య ప్రణయమూర్తి కళకళ. కృష్ణశాస్త్రిగారికోక యూర్వశి. నాయని వారి సొంతదని ప్రణయయాత్రకు ధ్యేయమైనది తత్వల. వంగూరివారికి 'ఎంకి' శ్రీ విశ్వనాథవారి గిరి కుమారుని ప్రేమగీతలలోగూడ నొక యారాధ్యదేవి కలదు అట్టి శ్రీరామచంద్ర అప్పారావు కవితలో"మోహినీ పాలెక్కరించును. శ్రీ కళకంకర శాస్త్రిగారి హృదయేశ్వరి లక్ష్మీనామ్ని. శ్రీ బోయి భీమన్న గారి కవితలో ప్రభ, దేవి. పైళాని వర్యాయ పదములన్నియు సారాధ్యప్రణయదేవతాకములే చేకులవాడు "ఓ పవి, నుహాసిని, వ్వన్నలోక రాజ్ఞి"యనియారాధించారు. దివ్యమైన యోగ శక్తుల విరహమును గూర్చిగానుచు చేయు నప్పుడు భావకులందరకును "రాధ"యే ఆరాధ్య దేవత. రాధను గూర్చి కవితరాయని భావకవి లేదన్న పక్షమయా క్తికాదోడు. మరి కొందరు ప్రకృతి కాంతనే దివ్యప్రేమ వ్యరూపిణిగా నావిష్కరించుకొనివారు. శ్రీ రాయప్రోలువారి ఆరాధ్యదేవత "లలిత" పైడిపాటి సుబ్బరామశాస్త్రి గారి భావి పాటలలో గూడ వారి యారాధ్య ప్రణయిని దర్శనము.

"కల్పము లతీతమైపోవుగాక దేవి,
నేనియందు వికస్వరలోదనము
ఏక నియతిని లోకమీక్షించుచున్న
శ్రీమదవలోకిశేశ్వర స్వామివోలె"
— శ్రీపథం,
— శ్రీ శివశంకర శాస్త్రి.

భావకవుల యూహాప్రణయ యాత్ర యనంతమైనది. వారి పరిక్షణలు విరహమునకు కూడ నంతులేనివి. అంతమేలేని దుఃఖవేదన వెగఁబొగుఁబట" వారికి పరిపాటి అవలోకి శేశ్వరులే. నీకందరును ప్రణయ విరేక్షణా విషయమును వారి వేదనా పారవశ్యమంతము లేనిది.

"అది విధి ఆశల్లదకిశ్వరీ ప్ర
దండ యామినీ కింకిణీ స్వనము దక్క
నా మనస్సేవే చీల్చికొన్నాను, ధగధ
గాగ్ని కాంతితో దా. వెల్లాడు నీవి
నీ మోహనమూర్తి గంటికి వద్ది
నాతు, తలపోసి మూర్ఛలో ముసిగినాను.
— శ్రీరామచంద్ర అప్పారావు.

భావకవుల మనోవేదన మెన్నటికిని తరిగి పోనిది. నా మనస్సేవే చీల్చికొన్నాను తల పోసి మూర్ఛలో ముసిగినాను. అను నంతటి విరత బాధాన్యగ్రము. ఏ నని చేసినను మనస్సె పరిపైనవో లగ్నము గావించియే యుండుట భావజనను.

నిమ్మదలపోయుచునె, నేజిక్షుముకొనిపోలి వచ్చి కాయలు వట్టి పూవుల్లు రేకెల్లు.
— ఎంకుకు!
— శ్రీ కవి కొండల

"నిమ్మ దలపోయుచునె, నేజిక్షుముకొనిపోలి పోరి, నని దుఃఖించు, సుకుమార ప్రకృతుల బాడు.

"రాశోరింటికైవ
రంగుతెచ్చే పిల్ల
నా సొమ్ము నా గుండె
నమిలి మింగిన పిల్ల
యెంకివంటి పిల్ల, లేదోయ్ లేదోయ్
యెంకినా వొంకింక, రాదాయ్ రాదోయ్
—నమిలి మింగిన నామెంకి,
—వంగూరి.

అశాగమునందు తెప్పవోలె తేలిపోయి నంద్ర నింబముల్ తన ప్రియురాలిని వెదకు కొనుట భావకవుల ఊహా ప్రణయ రహస్య ములలో నొకటి.

కాన్పించు లోకమున నెవ్వడు మదపు ఊహాప్రమాణమును వరిపోలడు. కని మన నెప్పటి కప్పుడెదియో కల్పించుకొని యానం దించును.

"నిమ్మ నెదనిల్చి నేను ధ్యానించునట్లు
నీవు నన్నెదనిల్చి ధ్యానింతువేని
అవ్యయామృత నింధు నిత్యందమధుర
భావ సంయోగ రసనిద్ది బడసగుదు"
— ప్రణయ లేఖ.
—సింగరి, కాటూరి.

సింగరి కాటూరి కవుల యూహాప్రేయసి కొంతవరకు మానవ రూపిణియే యన్నట్లు గోచరించును. ప్రణయ లేఖకు—సంపదగి వంత దూరములో నున్నది. భావకవులకు సహజమైన శ్రీద్వేగప్రవృత్తి. ఆరాధ్య భావన నీరిలో గూడ కలదు.

"తన పరికి రేయి వెన్నెల యెదవలించు
నిజపెదో, నా పథ." యని వేగిరించు
అనలమై కాల్చు నిశ్శబ్దమునె, కలంచి
పడువులె త్రించు కడల నా ప్రకుకనివుడు,
అయ్యయో, ఉత్కృష్టవిషాదార్థమూర్తి
ఈ నిశీథ నా హృదయాన నిండె,
పూరిమా శుభ్రయామిని. బొగ్గువోలె
ఈ యెదడవోలె, కాలిపోయినది నేడు"
—మూగబాధ.
—కృష్ణశాస్త్రి.

కృష్ణశాస్త్రిగారి యూహాప్రణయిని యూర్వశి వింగికడల మంది"నా పథోయిని వేగిరించునం దాటతో నెద కాలిపోవును ఏద్య విండ్య ఎఱగెత్తి వేద్యవిందని మూగబాధ రగిలి పెమలోకగీతికల నాలపించు వరకేగెకి విరత బాధావరితమా యూర్వశి విరహము. తమను కాన దివ్యలోకము నుండి యీహ లోకమునకు ప్రవాసము వచ్చినవానివిగా భావించుచు కృష్ణశాస్త్రిగారు. అట్లే వేదుల, బసవరాజు కూడ.

మవ్వపే నువ్వపే,
కవ్వించి నా కాళ్ళ
తవ్వించి నా కలల,
దవ్వుకుపువలల కెటకొ
పరువలెత్తావపే.
—మవ్వపే.
— బాపిరాజు.

ప్రేయసి మూహలో రూపు కట్టించుకొని "కళకళ" యని పేరు పెట్టుకొన్నారు. బాపిరాజుగారు. కాని మూర్తితో పట్టుకొనుటకు దొరకక, మిరిపిపాటుతో నెటకో పరుగు లెత్తి పోవుచున్నదామె, కవినువన్ను ఊహా ప్రణయి— నిర్మాణమున వ్యగ్రము కాగా. కలిగిన వంతాన భరము పీకవితవట్టి యిచ్చును.

"వల్లగా వెన్నెలలు కన్న
తల్లివోలె కాయు, గాని,
మనసేమో మాటుమణిగె''
—ప్రణయిని గీతము,
—సౌదామిని.

ఏదోవెప్పరాని యూహాప్రణయ భావన - మనవన్నంద్రమును గలించును. భీకర వంకీ భయమును ముంచున్న సముద్ర నిశ్శబ్దిత వలె మనస్సేమో మాటుమణిగెను. నిశ్శబ్దము మనస్సుపై పీడలను వరచివది. అవ్యక్త వేదనతో ప్రణయిని మనస్సు కలగుండు వదినది.

"అవ్వలి గట్టున వ్వన్నపురంబున
నవ్యయవిర్వ్యతి పీనులన్,
దోలాపేలన రక్షుఁడో ప్రియుఁగ
దుంగడు భావన పల్వెదవా"
—బావ్వదొత్తము.
—రామిరెడ్డి

"అవ్వలిగట్టున వ్వన్నపురము" నొక దానిని సృష్టించుకొని, అంతుగల అవ్యయ విర్వ్యతిపనులలో— మన్న ప్రియుఁగూర్చి తలపోయు ప్రేయసీ రూపమును బావ్వదొత్తములో శ్రీ రామిరెడ్డిగారు చిత్రించినారు.

"కలలోన నా యెంకి
కతలు సెపుతున్నది
పులకలకి పరుగుంటు
పూ కొట్టకున్నాను
తెలిసి రాదియరే
కల కలిగిపోతాని
ఒక్క నేనే నీవు
పెక్కు నీవులు నాకు
లేవకే నా యెంకి, లేవకే కదర,
తుపాకి సుకము, నే వింతవర తెరగనో
—కలలోన నా యెంకి
—వంగూరి.

"ఎంకి" యొక్కలో బవ్యశించిన కవికి కలలో మరొక యెంకి కన్పించినది. కతలు చెప్పుచున్నది. కవిత పయూనాను మానవా కృతికే పరిమిత మొవర్చి తన యన్వేషణకు మాత్రమే నిని రచింతమన్నను. కవి మనస్సున మెసలి—కతలు సెప్పి లాలించును నెటకో నవనవలోకములు ప్రాంగణములకుఁగొంటో, పువు మరొక యెంకి, "ఈ ఒక్కనేనే సికి" యనుటలో, మానవమూర్తిపై ప్రేయసికి, కవి తా దొక్కడే ప్రియుడైనను పెక్కు నీవులు నాక"ని మరల మరల వ్యన్న లోకములకు ప్రస్థానించును ప్రకుకను వర వళ మధురముగ మార్చుకొనుచు జీవించును

ఊహా ప్రణయ కవితల— వ్యక్తి ప్రేమ, స్వతంత్ర, పూర్వాధార విరహము, సంప్రదాయ వైముఖ్యము. వాస్తవ మున కతీతమైన ఆదర్శ ప్రణయము వారి ధ్యేయము అది "రహస్యగాథ" గా నుండవల యును. తమ్ము విరసించువారి యానందమున వారికి పాలక్కరలేదు, ఊహా ప్రణయ కవి తలలో వ్యక్తివాదము, ఆదర్శము. వ్యక్తి అద్వైతానుభూతికై చేయు ప్రయత్నముకూడ తెలియజేసును.

దూరపుకొండలు
—;చిత్రం : వేలూరి రాధాకృష్ణ

*** పుస్తకప్రపంచం

మహారాష్ట్ర నాటకరచన

ఆధునిక నేను మూడు రోజులు పూనాలో ఉన్నాను. ఆ ఊరు నాకు చాలా వచ్చినది. ముఖ్యంగా అచ్చటి స్త్రీలు. ఏ మాత్రమూ అడంబరమూ విశారమైన విలాసచేష్టలు లేకుండా ఎందరో స్త్రీలు కన్యలుగానూ ముత్తైదువులుగా కళకళ్ళాడే ముఖాలతో తమ తమ పనులపైన నీకడిక్షతో వెడుతూ ఉండడము నాకు ఎంతో ముచ్చటైనది. ఇంటికి కావలసిన విషయాలను గురించి బజారువని మాటుకుంటూ కాలిచడకన వెళ్ళేవారు కొందరు; ఆపీసులకు పశాలమున జేరాలనే ఆత్రుతతో సైకిళ్ళపై బారులు బారులుగా వెళ్ళే స్త్రీ జనం కొందరు; దూరప్రదేశాలకు బస్సు కోసం వేచివుండి ఉత్సాహంతో సిద్ధాపాటి మాట్లాడుకొంటూన్న స్త్రీ జనం కొందరు. నీకం పరిమధ్యా తమతమ పనులను చూచుకుంటూ, ఎదిగినవారిని ఎంతో దమవుతో వలకరిస్తూ వేగిరంగా వెళుతున్న పురుషజనము. అందరూ ఏదో ఒక నిర్ణీతమైన ఉద్దేశంతో మనుతున్నట్టు కనపించించేకాని వారిలో ఒకరుకూడా గాలితాకిడికి కొట్టుకుపోయే ఆకులా కనిపించలేదు. అప్పుడప్పుడున్నాను నేను; "ఇప్పటివారు నిజంగా జీవిస్తారు; మన ప్రాంతంలో మనము ఈదురోమంటూ బ్రతుకు ఈడుస్తాము !"అని.

నేను అనుకుంటాను: ఇటువంటి అద్భుత చైతన్యాన్ని, ఈ ప్రజా నిత్యజీవితాన్ని, గొప్ప ప్రజ్ఞతో ప్రదర్శించినది అధునిక మహారాష్ట్ర నాటక సాహిత్యము అని. ఈ ఉద్దేశాన్ని బలపరచే బదు ఉత్తమ నాటకాలు నా బల్లమీద ఉన్నవి. వీటిని తెలుగు చేసినది నిద్దహస్తుడు ఎన్. జగన్నాథ్ అనువాదం ఏ మాత్రమూ అనువాదంలా కనపించదు. ప్రతి ఒక్క రచనా స్వతంత్ర రచనలాగే సాధీన సంపూర్ణమైన శైలగుణ తనంతో నడుస్తుంది.

ఈనాటకలు నలుగురు రచించినవి: శ్రీ విజయశేందూర్కర్ రచించిన "అక్కర తీరాక" అనే నాటక (తెలుగుసేత అను వాదకుడు పెట్టినది) "ఏమో, గుర్రం ఎగరా వచ్చు" అనే నాటక; శ్రీమతి ముక్తాబాయి దీక్షిత్ రచించిన "అదీ ఒక జాదం; అంశే:!" అనే నాటక; శ్రీ గోపాలటాక్కర్ రచించిన "వతంగం" అనే నాటక; శ్రీ ప్రహ్లాద్ కేశవ రచించిన "లోకం ఏమంటుంది?" అనే నాటక.

ఈ నాటకల ఇతివృత్తం అతి సహజంగా ఉంటుంది. అసంభవమైన సన్నివేశాలు ఏమీ ఉండవు. సంభాషణ చకచకా వదిలిపోతుంది. ప్రతి రచనా ఉనికే వేళంబరముతోనుమ రచించినది గాక జనుల దృష్టిని ఏదో ఒక ప్రత్యేకమైన సాంఘిక సమస్యపైన కేంద్రీకరించే ఉద్దేశంతో సాగినవే. ఈ అశయంలో రచయితగాని రచయిత్రిగాని చాలావరకు కృతకృత్యులయి ఉంటారని మనము భావింప వచ్చును.

"అక్కర తీరాక" అనే నాటకలో సమస్య చిత్రమైనదే. దురదృష్టవశాత్తు పొరమైన పొరపాటు మూలాన, పెండ్లిగాకుండా శిల్పిగా నున్న కుమార్తెకు ఎల్లాగైనా పెండ్లిచేసి ఆ మగదే పుట్టబోయే పాపకు తండ్రి అని లోకానికి పెళ్లికి చేయాలనే ధనికుడైన తండ్రి చేసే యత్నము ఈనాటకకు కీలకము. క్రూడ

పుష మరొక యెంకి, "ఈ ఒక్కనేనే సికి" యనుటలో, మానవమూర్తిపై ప్రేయసికి, కవి తా దొక్కడే ప్రియుడైనను పెక్కు నీవులు నాక"ని మరల మరల వ్యన్న లోకములకు ప్రస్థానించును ప్రకుకను వర వళ మధురముగ మార్చుకొనుచు జీవించును

ఊహా ప్రణయ కవితల — వ్యక్తి ప్రేమ, స్వతంత్ర, పూర్వాధార విరహము, సంప్రదాయ వైముఖ్యము. వాస్తవ మున కతీతమైన ఆదర్శ ప్రణయము వారి ధ్యేయము అది "రహస్యగాథ" గా నుండవల యును. తమ్ము విరసించువారి యానందమున వారికి పాలక్కరలేదు, ఊహా ప్రణయ కవి తలలో వ్యక్తివాదము, ఆదర్శము. వ్యక్తి అద్వైతానుభూతికై చేయు ప్రయత్నముకూడ తెలియజేసును.

దైన తండ్రి కన్నకూతురు సౌభాగ్యంకోసం తాపత్రయ పడడమూ, ఆ తురదృష్టవంతురాలి దెవ కన్నతల్లి కడుపా అప్పటికంటె ముఖ్యంగా, మొదట దశలాభుకోవమే ఈ వ్యవహారంలో దిగినా, ఆడుగడుగునకూ తన ఉన్నత శీలత్వమునూ అతి ఉదార స్వభావమునూ ప్రకటించే నిర్వహణవు పెండ్లికుమారుని కొత్తరకమైన మన్వభావమూ ఈ నాటకకు వన్నె తెస్తాయి.

"ఏమో, గుర్రం ఎగరావచ్చు !" అనే పేరుగల నాటకలో శ్రీ శేందూర్కర్ మనలో ఒక గొప్ప ఆశాభావాన్ని నిలపయత్నిస్తాడు. పరిస్థితులు ఎంతటి విప్పగా కలిగించేపైన నా గోరంతయిన ఉంటే అదే విప్పంలించి మనకు ఎప్పటికైనా మన చిరాశలు కావచ్చును అనే భావాన్ని ప్రస్ఫుటము చేస్తారు. ఈ నాటకలో సంభాషణ చాలా చురుకుగా నడుస్తుంది; ఎంతో భావయుక్తంగా ఉంటుంది. ఉదాహరణకు. రామచంద్రం అనే ఒకప్రధాన పాత్ర అనే మాటకు : "ఎనాళ్ళని ప్రకాశరావు! ఇంటివరకూ వెళ్ళి, తడబడి ఎన్నిసార్లు తిరిగివచ్చానో మీకు తెలియదు నేను నా వెప్పలేను మీతో. ఇంకా చాలా సంగతులు చెప్పలేను ఎన్నటికీ! ఇంకా ఎంత మంది ఇళ్ళకు వెళ్ళామనుకున్నారు : ఎన్నిమెట్లు ఎక్కబోయి వెనక్కు తిరిగి వచ్చాలో మీరే లెక్కగట్టు...అంతకంటే ఇక ముందు ఉపవాసా లుండటమే నయము. ఇక ఎవరి దగ్గరకూ వెళ్ళక్కరలేకు అనిపిస్తోంది. కాని ఇప్పుడు మట్టుకు వెళ్ళవస్తాను. ప్రకాశరావు దగ్గరకు వెళ్ళి డబ్బు తీసుకొస్తాను. చేతులు చాచి భిక్షమెత్తి కళాహీనంగా నవ్వి "అప్పు"అని అటుంచి. మళ్ళీ శ్రోతలవలనే ఇస్తానని అబద్ధం చెప్పి—"

కొన్ని కొన్ని విశేష పరిస్థితులలో మానవ ప్రకృతి ఎలా ప్రవర్తిస్తుందో ప్రస్ఫుటమవు తుంది పై సంభాషణలో.

శ్రీమతి ముక్తాబాయిదీక్షిత్ రచించిన "అదీ ఒక జాదం ! అంశే:" అనే పేరుగల నాటకలో రచయిత్రి ఎటువంటి వివాహమూ, స్వయంవరమైనా, పెద్దల ఏర్పాటు చేసినదైనా సంపూర్ణ సుఖప్రదముగా పరిణమించదము మన అదృష్టమునైన అధారపడి ఉంటుందని నిరూపయత్నిస్తారు. ఇంచుమించు మన అందరి అనుభవమూ అంతేకాబట్టి ఈ నాటక చదువరుల అనక్తిని అరికట్టుతుంది.

"వతంగం" అనే పేరుగల నాటకలో శ్రీ టాక్కర్ కుటుంబాన్ని కుటుంబ పోషణ నిమిత్తము భర్తతోపాటు తామున్నూ ఏదో ఉద్యోగం చేస్తూ ఎటువంటి పరిస్థితులకూ తమ శీలానికి భంగముకాకుండా కాపాడుకోవచ్చునని నిరూపిస్తారు. ఈ నాటక ఇతి వృత్తము మిక్కిలి ప్రస్తుత మైనది.

అనేక కారణాలవల్ల - ముఖ్యంగా మన కేమి కావాలో మనకే తెలియకపోవడం మూలానూ మనలో తగినవంత త్యాగబుద్ధి లేకపోవడం వల్లనూ ఈ రోజులలో చాలా వివాహ సంబంధాలు విచ్ఛిన్న మవుతున్నాయి. ఇందుకు ఇతను కారణమా అమె కారణమా అనే తర్కన భర్కన నిరుపయోగము. పరిస్థితులు మితిమీరి, కలసి వుండడము ఇద్దరికీ యమయాతనగా తన్నప్పుడు ఇద్దరూ విడిపోయి తరి తరి క్రొత్త మార్గము కోసము తప్ప గత్యంతరములేదు అలా విడిగా ఉన్నప్పుడైనా మనశ్శాంతి కావలసిన మనశ్శాంతి కొంతైనా వారిదుపుటికి లభించవచ్చు. ఇటువంటి ఇతి వృత్తాన్ని తీసుకుని శ్రీ ప్రహ్లాదకేశవ అత్రేబాలా చక్కని నాటక వ్రాశాడు. మరాఠీలో "జగ్ కాయ్ మ్హణ్లేర్" అనే పేరుకు శ్రీ జగన్నాథ్ పెట్టిన తెలుగు పేరు "లోకం ఏమంటుంది." అని.

మొత్తంమీద ఈ ఐదు నాటకాలూ అధునిక ఆంధ్ర నాటికా రచనకు ఎన్నో విధాల ఒరవడిగా ఉంటాయనడానికి సందేహంలేదు.

ఈ ఐదు అనువాదాలూగాక శ్రీ జగన్నాథ్ తాను స్వయంగా రచించిన నాటిక ఉన్నది. ఆ నాటక పేరు "మనస్సాక్షి". విపరీతమైన ద్రోహము చేయబడ్డ వ్యక్తి ఎల్లాగైనా కసి తీర్చుకోవనున్నవని ఉన్నా, ఆ కసి తీర్చుకోడ

కి ఒక నీతి నియమమూ ఉన్నాయనీ ఎటువంటి పరిస్థితులలోను మనం మన మనస్సాక్షికి వ్యతిరేకంగా వెళ్ళలేమని రచయిత నిరూపించారు. నాటక శైలీ పరంగా చాలా బాగున్నాయి.

* * *

ఆరు నాటకాలు: ప్రచురణ ప్రేమ్ చంద్ పబ్లికేషన్స్, విజయవాడ; అక్కరతీరాక - రచన : విజయశేందూర్కర్, ఏమోగుర్రం ఎగరావచ్చు - రచన : విజయశేం దూర్కర్, అదీ ఒక జాదం, అంశే-రచన : ముక్తాబాయ్ దీక్షిత్. వతంగం-రచన : గోపాల్ టాక్కర్, లోకం ఏమంటుంది-రచన : ప్రహ్లాద కేశవ అత్రే, తుదకు పుస్తకాలు ఒకొక్క పుస్తకం వెల రు 2/- మేలు ప్రతి రు 3/-

మనస్సాక్షి-తెలుగు నాటక; రచన-ఎన్. జగన్నాథ్, వెల రు 3/. మేలు ప్రతి 4/-

—శ్రీ ఆనంట జానకిరామ్

యువ కథామాల

వివిధ రచయితలు. పేజీలు 149. వెల 2 రూ పాయలు. ప్రచురణ; ఉత్తరాంధ్ర గ్రంథమాల. విశాఖపట్నం.?.

బాహంతో ప్రాణమే పోతుందని భయం వేసినప్పుడు, మొక్కుల నాడు పీకి ముడులు వేసి పాత అటి రేకను బావిలోకి దింపి పైకి తీస్తుండగా తాడు జవజవలాడినప్పుడు, పెదవులు తడారిపోతున్న వ్యక్తి మనసు ఏమం టుంది? ఆతడప్పుడా తాటికీ నీటికీ ఇచ్చేనిదాన ఎట్టిది? సకలదేవతలకూ మొక్కుతుంది మనసు. నీటిబొట్టు రూపాయన్నవరే విసిరి పారేసి తాగాలనిపిస్తుంది.

బలరాం అవస్థ సర

"తెలుగు సాహిత్యం సుసంపన్నమైనది"

తిరుపతి సభలో శ్రీ లక్ష్మీకాంతం వివరణ

"తిరుపతి, జూన్ 1—

"ఇతర భారతీయ భాషల సాహిత్యాలతో తెలుగు సాహిత్యాన్ని పోల్చిచూస్తే మనది సుసంపన్నమైన విశిష్టమైన సాహిత్యం అని తేలగలదు" అని శ్రీ పింగళి లక్ష్మీకాంతం అఖిల భారత తెలుగు రచయితల మహాసభ సోమవారం సమావేశం అధ్యక్ష పీఠాన్నుంచి ఉద్ఘాటించారు.

తెలుగు సాహిత్యాన్ని సామాన్య ప్రజానీకానికి అందుబాటులోకితెచ్చి ప్రజాభిమానాన్ని వంపొందించడంలో ఆకాశవాణి ప్రశంసనీయమైన కృషి చేసినదని ఆయన చెప్పారు.

తెలుగుకవిత్వం బహుముఖాల విస్తరిల్లినదని, దీని ఆవిర్భావస్థానం సమాజమేనని ఆయన అన్నారు. కవిత్వం మోక్షాన్ని సిద్ధింపచేసుకోడానికి కాదని, పురుషార్థాలలో ధర్మ, అర్థ, కామాలను మాత్రమే సాధించడానికి కవిత్వం ఉపకరణం అని ఆయన వివరించారు.

సోమవారంనాటి సాయంసమయ సమావేశానికి శ్రీజోలెటి కవికరాజు ప్రారంభోత్సవం చేశారు.

సుప్రసిద్ధ రచయిత సుప్రసన్న ప్రసంగిస్తూ, ప్రాచీన సాహిత్యం నుంచే నవ్యసాహిత్యం ఆవిర్భవిస్తుందని చెప్పారు. పాత కొత్తలు రెండూ వేరు వేరు కాదని ఈరెంటిని అనుసంధించేది వున్నదని అన్నారు

ఇంగ్లీషు సాహిత్యాన్ని పరికిస్తే బర్న్స్ విగ్గోల్డ్‌స్మిత్ అనుకరించాడని, షెల్లీ మిల్టన్‌ను అనుకరించాడని, ప్రఖ్యాత నాటకరచయిత బెర్నార్డ్ షా కొన్ని కొన్ని సందర్భాలలో ఇబ్సన్‌ను అనుకరించాడని తేలగలదని ఆయన అన్నారు. తెలుగు రచయితల విషయంలోకూడా ఇదే సంభవిస్తున్నదని ప్రాచీన సాహిత్యం ప్రభావం ప్రవరించని రచయిత వుండడని పేర్కొన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"శ్రీ విశ్వనాథసత్యనారాయణ వంటి సమకాలీన రచయితలు తిక్కనను అనుకరించడానికి యత్నించారు. శ్రీ వేమూరి, శ్రీ దేవుల పల్లి కృష్ణశాస్త్రి సన్నయభట్టారకుని అనుసరించారు. ధంధో విషయాలపై తిరుగుబాటు చేసిన శ్రీశ్రీ కూడా శ్రీనాథ, భట్టుమూర్తి లను అనుసరించారు.

ఇదంతామాస్తే నవ్యసాహిత్యాన్ని ప్రాచీన సాహిత్యం ప్రభావితం చేస్తుందని తేలగలదు"

శ్రీ పేరుమళ్ళ కామేశ్వరరావు, శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్య, ప్రసన్న వెలిబుచ్చిన భావాలతో ఏకీభవించలేకపోయారు. నవ్యసాహిత్యం అనేక కొత్త పుంతలను త్రొక్కిందని వివరించారు.

ప్రాచీన తెలుగుకవులు సంస్కృతం అధ్యయనం చేసేవారని. అందువలన వారిపై సంస్కృత సాహిత్యప్రభావం పడేదని ఆధునిక కవులు, రచయితలు ఇంగ్లీషును అధ్యయనం చేస్తున్నారు కనుక వీరిపై ఇంగ్లీషు సాహిత్యం ప్రభావం ప్రవరించిందని శ్రీ గొర్రెపాటి అన్నారు.

"14, 15 శతాబ్దాలకు చెందిన ప్రాచీన సాహిత్యం" అన్న అంశంపై చర్చాగోష్ఠి జరిగింది.

శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ లేకపోవడంతో శ్రీ ఆమంచర్ల కాళీ గోష్ఠికి అధ్యక్షత వహించారు.

శ్రీ వి. ఎస్. మూర్తి గోష్ఠిని ప్రారంభించారు.

శ్రీ పైడిపాటి సుబ్బరామశాస్త్రి ప్రసంగ వ్యాసాన్ని శ్రీ చల్లా రాధాకృష్ణమూర్తి చదివారు.

శ్రీ బి ఎస్, మూర్తి ప్రసంగిస్తూ, కవిత్వం స్తంభీభూతస్థితిలో ఎప్పుడూ వుండదని, కవిత్వం చైతన్యవంతమైనదని, ఒక జీవనదిలా అది నిరంతరం ప్రవహిస్తుందని, అనేక రూపాలను వంతరించుకొంటుందని, మానవ వాళి పురోభివృద్ధికే ఎప్పుడూ దోహదం చేస్తుందని అన్నారు. శ్రీనాథ, ఎర్రాప్రగడ, పోతన, పోతన్న 14, 15 శతాబ్దాలలో ఆంధ్ర సాహిత్యాకాశంలో ఉజ్జ్వలంగా ప్రకాశించిన తారకలు అని శ్రీ పైడిపాటి అన్నారు.

తెలుగు సాహిత్య చరిత్రలో ఈ కాలం ఉత్తమమైనదని ఆయన చెప్పారు.

యువ కళాకారుల చిత్రాలను, యువ రచయితల గ్రంథాలను ప్రదర్శించారు. తిరుపతి పురపాలక సంఘం అధ్యక్షుడు శ్రీ పి. ఎస్. గురువారెడ్డి ఈ ప్రదర్శనానికి ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ విశ్వనాథకు సన్మానం జరిగింది. శ్రీ విశ్వనాథకు జస్టిస్ కొండవీటి, శ్రీ వెంకటేశ్వరస్వామి బంగారు ప్రతిమను బహూకరించారు. పట్టు, తాంబూలం ఇచ్చి సత్కరించారు.

తనకు ఈ సన్మానం చేసిన వారికి శ్రీ విశ్వనాథ కృతజ్ఞతలు తెలియజేశారు.

శ్రీ బి. గోపాలరెడ్డి, స్వామి శివశంకరశాస్త్రి, బాలిలాల్, పోతలపట్టు శ్రీరాములు వంటి ప్రముఖుల చర్చాగోష్ఠికి హాజరై ఆయన తెలిపారు.



విజయవాడ సిటీబస్ యజమానుల తరపున శ్రీ చెన్నుపాటి కృష్ణమూర్తి బంధువులో కృష్ణాజిల్లా కలెక్టర్ శ్రీ అంబాడ్ అతీఖాన్‌కు నెహ్రూ స్మారక నిధి నిమిత్తం మొన్న పదివేల రూపాయల చెక్కు ఇచ్చినప్పటి ఫోటో

"ఎవరు దాడి చేసినా ఎదుర్కొనడానికి ఢిల్లీ సంసిద్ధంగా వున్నది"

— హైదరాబాద్‌లో డి. ఎస్. రాజు వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 2—

"సరిహద్దులోనైనా ఎవరైనా దాడిచేస్తే దానిని ఎదుర్కొనడానికి ప్రభుత్వం పూర్తిగా సంసిద్ధంగా వున్నదని రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ డి ఎస్. రాజు నిన్న ఇక్కడ పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో చెప్పారు.

"పరిస్థితిని గురించి ప్రభుత్వానికి పూర్తిగా తెలుసునని" "ఎప్పుడు ఏవిధంగా దేశాన్ని విదేశీ దురాక్రమణనుంచి రక్షించాలో మనకు తెలుసు" అని ఆయన అన్నారు.

రాజస్థాన్ ప్రాంతంపై పాకిస్తాన్ దాడి చేయడం, సరిహద్దులలో కాల్పులు జరపడం ప్రజల దృష్టిని మళ్ళించడానికి పాకిస్తాన్ చేసిన ఎత్తుగడఅని తాము భావిస్తున్నట్టు ఆయన తెలిపారు.

కచ్ ప్రాంతంపై ఆకస్మిక దాడి జరపడం వల్ల పాకిస్తాన్‌కు ప్రారంభంలో కొన్ని లాభాలు కల్గి వుండవచ్చునని, పాకిస్తానీలను త్రిప్పికొట్టడం మనకు చాలా సులభమైనదనని అని ఆయన పేర్కొన్నారు.

యుద్ధమేకనుక వస్తే విజేతలు, పరాజితులు ఇద్దరూ సమానంగా నష్టపోతారని ఆయన చెప్పారు.

ఇండియా సైనిక పాటవం గొప్పదని చెబుతూ, గతసంవత్సరంలో జరిగిన సరిహద్దు సంఘర్షణలలో ఇండియా వైపున 150 మంది మరణించగా, పాకిస్తాన్ వైపున 450 మంది మరణించారని ఆయన అన్నారు.

ఇండియా తన పదాతి బలాలను అనాటికానాడు పెంచుకుంటూ వస్తున్నదని, దేశంలో వివిధ ప్రాంతాలలో ఆయుధ కర్మాగారాలు నెలకొల్పడం జరగుతున్నదని, ప్రజలంతా ప్రభుత్వాన్ని బలపరుస్తున్నారని ఆయన వివరించారు. ఇంకేకాక పాకిస్తాన్ దురాక్రమణను త్రిప్పికొట్టగలమని అన్ని పార్టీలవారు కోరుకున్నారని చెబుతూ, "త్రిప్పికొట్టడం చాలా సులభమైనదని కాని చేసిచూడడం తెలివైనదని" అని ఆయన అన్నారు.

ఇండియాతో వున్నహితసంబంధాలు కల్గి వుండాలని పాకిస్తానీలలో చాలా మంది అభిలషిస్తున్నారని, పాకిస్తాన్‌తో సరిహద్దు వివాదం అన్నది చాలాకాలంపాటు వుండే సమస్య అని మనపిల్లలకు ఈ సమస్యను బహుశా పరిష్కరించవచ్చు అని ఆయన విపులీకరించారు.

ఒక విలేకరి ప్రశ్నకు సమాధానంగా పాకిస్తాన్‌కు చైనా నైతికమద్దతు ఇస్తున్నదని శ్రీ రాజు చెప్పారు.

మన సరిహద్దులలో 16 డివిజన్‌ల చైనా సైన్యం వున్నదని వెల్లడిస్తూ, చైనా మనపై మరొకసారి దాడి చేయదని తాము భావిస్తున్నట్టు ఆయన తెలిపారు.

మిగ్ ఫ్యాక్టరీ నిర్మాణం నిర్ణీత ప్రకారం జరుగుతున్నదని చెప్పారు.

నగరంలో శ్రీ రాజు నాలుగు రోజులపాటు వున్నారు. నిన్న ఇక్కడ నుంచి బయలుదేరి ఢిల్లీ వెళ్ళారు.

51.87 కోట్ల గుప్తధనం

స్వచ్ఛందంగా ప్రకటించబడినట్టు వెల్లడి

న్యూఢిల్లీ, జూన్ 1— స్వచ్ఛందంగా గుప్తధనాన్ని వెల్లడించే పథకం కింద మొత్తం దేశంలో 51.87 కోట్ల రూపాయల గుప్తధనం వెల్లడైనట్టు నేడు అధికార ప్రకటన జరిగింది.

మూడు మాసాలపాటు అమలులోవున్న ఈ పథకం నిన్నటితో ముగిసింది.

గుప్తధనాన్ని వెల్లడించేవారి సౌకర్యార్థం కాన్పిటోట్ల పిన్న కొత్త ఆదాయంపన్ను అసెస్మెంటు రాత్రి ప్రొద్దుపోయేవరకు తెరచివుంచబడ్డాయి.

మొత్తంమీద 1979 మంది తమ గుప్తధనాన్ని ప్రకటించారు.

ఉపికిలి అగ్నిప్రమాదం

12 గృహాలు దగ్ధం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

భీమవరం, జూన్ 2 — ఇక్కడకు ఎనిమిదిమైళ్ళ దూరంలో ఉన్న ఉపికిలి గ్రామంలో మొన్న అగ్నిప్రమాదం సంభవించింది. 10 పాకలు, రెండు పెంకుటిళ్లు, ఆరు పశువుల శాలలు, ఇంకా కొన్ని వామలు కాలిపోయాయి. చెరకు పంటకూడా కాలిపోయింది.

45 సంవత్సరాల వయసుగల ఒక మహిళకు మంటలలో చిక్కుకొన్నందువల్ల గాయాలు తగిలాయి. ఆమెను పైలా సర్వేసు వారు స్థానిక ప్రభుత్వఆస్పత్రిలో చేర్చారు. అయిదువేల రూపాయల విలువగల బంగారం, నగలు కాలిపోయినట్టు తెలుస్తున్నది. సమాచారం అందిన వెంటనే ఫైర్ ఆఫీసర్ శ్రీ మహమ్మద్ హుస్సేన్ ప్రమాదం జరిగిన స్థలానికి వెళ్ళి మంటలను అదుపులోకి తెచ్చారు. దు 30 వేలకుపైనా విలువగల ఆస్తి నష్టమై ఉంటుందని భావిస్తున్నారు.

పట్టణంలో వడగాలులు

గత మూడురోజులుగా ఇక్కడ బాగా వడగాలులు వీస్తున్నాయి. మొన్న ఇక్కడ ఉష్ణోగ్రత 109 ఫారన్ హైట్ డిగ్రీలున్నది. గత పదిసంవత్సరాలలో ఇంత ఉష్ణోగ్రత ఎప్పుడూ లేదు. వృద్ధులు, శిశువులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఉదయం ఎనిమిది గంటలనుంచే వడగాలులు వీస్తున్నాయి.

పూళ్లగ్రామంలో హత్య

ఏలూరు, జూన్ 1 — తోడిబెట్టి రామారావు అనే వ్యక్తి తన భార్యకాళ్ళు నరికింది ఐదు సంవత్సరాలకి పూనుకొన్న విషాద ఉదంతం ఒకటి తెలియవచ్చింది.

నిన్న ఉదయం తనభార్య మేనబావమ (మేనత్తకొడుకు) రామారావు దంపివేశాడు. తన అత్తను, ఇద్దరుబావమరదులను తీవ్రంగా గాయపర్చాడు. ఇంతతో వంతృప్తి చెందక అగ్రహోద్రగుడై ఇంకా మరికొంత మందిని వధించడానికి సిద్ధపడుతుండగా అతని కొడుకే అతనిని పట్టుకొని గదిలో బంధించారు.

ఈ విషాద సంఘటన ఏలూరు తాలూకా పూళ్ళ గ్రామంలో సంభవించింది.

రామారావును పోలీసులు అరెస్టుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

లోకసభ సమావేశం

ఆగస్టు 16 న ప్రారంభం

న్యూఢిల్లీ, జూన్ 1—లోకసభ బడ్జెటు సమావేశం ఆగస్టు 16 వ తేదీన ప్రారంభం కాగలదని అధికార రీత్యా నేడు ప్రకటించారు.

ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీబోర్డు

టెండరు నోటీసు

దిగువ పేర్కొన్న హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టుకు సంబంధించిన ఈ దిగువ పనులకు, అయా పనుల కెదురుగా ఉదహరించబడిన తేదీల లోపల చీఫ్ ఇంజినీర్ (సివిల్). ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్, నెం. పిఆర్లు/ది/259, హైదరాబాదు, హైదరాబాదులో చేరేటట్టు రూపిక్లేటులో సీల్డు టెండర్లు కోరబడుతున్నవి.

సీరియల్ నెం.	పని పేరు	పనియొక్క సుమారు విలువ రు.	ఎర్నెస్టుమనీ డిపాజిట్టు రు.	పని పూర్తిచేయవలసిన గడువు	అస్కుకం వస్తువుతో టెండరు పెట్టు తేదీ	స్పెసిఫికేషను తీరిచేసే తేదీ	టెండర్లు స్వీకరించే చివరి తేదీ	కాంట్రాక్టు పద్ధతి
1.	డొంకరాయి డామ్ వద్ద, ఎర్రోట్, ఎగ్జిట్ అరోహా టైవర్లన్ తొరంగాన్ని త్రవ్వుట.	20.00 లక్షలు	50,000	31.12.65	30.60	15.6.65	15.7.65 న సాయంత్రం 3 గంటలకు ఎల్. ఎన్.	
2.	రివర్ బెడ్, కాఫర్ డామ్ నిర్మాణంతో సహా, డొంకరాయి డామ్‌కు పునాదులను త్రవ్వుట.	15.00 లక్షలు	37,500	31.12.66	30.60	15.6.65	15.7.65 న సాయంత్రం 3 గంటలకు ఎల్. ఎన్.	
3.	వర్క్ షాప్, లైవింగ్ వర్కుతో సహా, హెడ్ రేస్ తొరంగాన్ని త్రవ్వుట.	334 లక్షలు.	8,35,000	31.12.67	51.00	30.6.65	15.6.65 న సాయంత్రం 3 గంటలకు ఎల్. ఎన్	

పైన ఉదహరించబడిన టెండర్లు స్వీకరించబడిన చివరి తేదీలో సాయంత్రం 3.30 గంటలకు, హాజరైఉన్న టెండరుదార్ల సమక్షంలో టెండర్లు తెరవబడతాయి.

విశాఖపట్నం జిల్లాలో నర్సీపట్నం రోడ్ రైల్వేస్టేషనుకు సుమారు 130 మైళ్ళ దూరంలోఉన్న దిగువ సీలేరు హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు స్థలంవద్ద ఈ పనులు ఉన్నవి.

నర్సీపట్నం స్టేట్ బ్యాంకి ఆఫ్ ఇండియాలో చెల్లించబడేట్టు, సూపరింటెండింగ్ ఇంజినీర్, దిగువ సీలేరు హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు విశాఖపట్నం జిల్లా పేరున అయా టెండరు స్పెసిఫికేషనుల ఖరీదు పెట్టాలికి స్టేట్ బ్యాంకి ఆఫ్ హైదరాబాదు స్టేట్ బ్యాంకి ఆఫ్ ఇండియా లేక దాని బ్రాంచీలో లేక ఏ ఇతర షెడ్యూల్డు బ్యాంకులోనైనా తీసుకున్న క్రాస్డు డిమాండు డ్రాఫ్టును ఇతనపని విలువ పూర్వకమైన దరఖాస్తును పంపి, చీఫ్ ఇంజినీర్ (సివిల్) ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్ నెం. పిఆర్లు/ది/259, హైదరాబాదు. హైదరాబాదులో లేక సూపరింటెండింగ్ ఇంజినీర్, దిగువ సీలేరు హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు, సీలేరు (వి. ఓ.) విశాఖపట్నం (జిల్లా) మంచి అయా పనులు కెదురుగా ఉదహరించబడిన తేదీనుంచి అన్ని పనిదినాలు దినములలో టెండరు స్పెసిఫికేషనులను పొందవచ్చును.

టెండరు స్పెసిఫికేషను ఖరీదు ఎట్టి పరిస్థితులలోను వాపసు ఇవ్వబడదు.

ఇంకా ఇతర వివరాలను ఆఫీసు పనివేళల లోపలో, ఈ క్రింది సంతకందారు అడిగినట్లయితే పొందవచ్చును.

టెలిగ్రామ్: "హైడ్రాలిక్స్" హైదరాబాదు. టెలిఫోను: 34712.

కె. వి. శ్రీనివాసరావు.
చీఫ్ ఇంజినీర్ (సివిల్). ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్.

బోనస్ కమిషన్ సిఫారసుల అమలు

గూడూరులో శ్రీ సంజీవయ్య వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గూడూరు, జూన్ 2. ఇటీవల ఇక్కడ శ్రీ తిక్కవరపు రామిరెడ్డి అధ్యక్షతన జరిగిన దక్షిణ భారత మైకా గనుల యజమానుల సంఘం సమావేశంలో కేంద్ర కార్మిక శాఖ మంత్రి శ్రీ డి. సంజీవయ్య ఉపన్యసించారు. సంఘం కార్యదర్శి ఎమ్. ఆర్. రెడ్డి మంత్రికి స్వాగతం చెప్పి, ఒక మెమొరాండమును సమర్పించారు. పని జరుగుతున్న గనుల సంఖ్య 144 నుంచి 46 కు తగ్గిందని. ప్రావిడెంటుఫండు కంట్రిబ్యూషను 6¼ శాతం నుంచి 8 శాతంకు పెంచడం పరిశ్రమకు మరింత భారం కాగలదని మెమొరాండంలో వివరించారు. గనుల జాతీయ లిమిటెడ్ సమితిలో పరిశ్రమకు ప్రాతినిధ్యం ఇవ్వాలని కూడా కోరారు.

గనుల పరిశ్రమ లన్నింటిలోను బోనస్ కమిషన్ సిఫారసులను అమలు జరుపుకున్నట్టు. మైకా గనులను మినహాయించి అవకాశంలేదని శ్రీ సంజీవయ్య అన్నారు.

పరిశ్రమలోని పరిస్థితులను వ్యయంగా జూచి, తెలిసుకోవడమే తన పర్యటనలోని ఉద్దేశ్యమని అయన అన్నారు. జాతీయ సమితిలో మైకా పరిశ్రమకు ప్రాతినిధ్యం ఇవ్వబడుతుందని హామీనిచ్చారు.

గూడూరు పంచాయతీ సమితిహాలులో కార్మిక సంఘాల అధ్యక్షులైన ప్రముఖులు సభకు అయన హాజరయ్యారు. భారతీయ మైకా మజ్దూర్ సంఘం అధ్యక్షులు డాక్టర్ సుంకర రామచంద్రరావు సభకు అధ్యక్షత వహించారు. పోరి గనులలో జరిగిన ప్రమాదంలో మరణించిన వారిపట్ల సంతాప సూచకంగా ఒక నిమిషంపాటు మౌనం పాటించారు.

దక్షిణభారత రైల్వే కార్మికుల సంఘం అధ్యక్షులు శ్రీ ఎస్. నీలకంఠం మంత్రికి మెమొరాండం సమర్పించారు, జీతాలను పెంచాలని మెమొరాండంలో కోరారు.

శ్రీ సంజీవయ్య సమాధానమిస్తూప్రభుత్వం కాయకర్తుల కృషిచేస్తున్నదన్నారు. రైల్వే కార్మికులకు పేకమిషన్ సిఫారసులను గాని లేక వేజ్‌బోర్డు సిఫారసులను గాని అంగీకరించాలన్నారు.

హరిజన పాలెంలో జరిగిన సభలో కూడా ఆయన ఉపన్యసించారు.

విశ్వవిద్యాలయాలలో వ్యావహారిక భాష

త్వరగా ప్రవేశపెట్టడం అవసరమని తిరుపతి మహాసభలో వక్తల ఉద్ఘాటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి) తిరుపతి, జూన్ 2—

"విశ్వవిద్యాలయాలలో వ్యావహారిక భాష వాడకాన్ని ప్రవేశపెట్టవలసిన ఆవశ్యకతను గురించి పలువురు వక్తలు అఖిల భారత తెలుగు రచయితల తృతీయ మహాసభ మంగళవారం నాటి సాయంత్రం సమావేశంలో వక్కాణించారు.

శ్రీ మూలేమంగళ రామారావు వ్యావహారిక భాషపై జరిగిన గోష్ఠిని ప్రారంభిస్తూ, విశ్వవిద్యాలయాలలో బోధనాభాషగా వ్యావహారిక భాషను ప్రవేశపెట్టడం ఎంత త్వరలో జరిగితే అంతమంచిదని చెప్పారు.

విశ్వవిద్యాలయాలలోని అధ్యాపకులు తెలుగులో బోధించటానికి సిద్ధంగా లేరనే వాదం ప్రాచుర్యంలో వున్నదని. అధ్యాపకులకు ప్రత్యేక కోర్సులను నిర్వహించి ఈ లోపాన్ని సరిదిద్దగలమని అయన అన్నారు. ప్రభుత్వం కూడా తన కార్యకలాపాలను తెలుగులోనే నిర్వహించాలని, అప్పుడే తెలుగు భాష ప్రాముఖ్యాన్ని పంతరించుకోగలదని అయన వివరించారు.

విశ్వ విద్యాలయాల నుంచి బయటకు వచ్చిన పట్టభద్రులలో చాలా మంది ప్రభుత్వోద్యోగాలలో చేరుతున్నారని, కొద్దిమంది మాత్రమే నిరుద్యోగులు అవుతున్నారని అయన పేర్కొన్నారు.

మన పరిపాలనలో తెలుగులో పాండిత్యం కలిగి వుండవలసిన అవసరంలేదని, తెలుగులో సులోకంగా, నవ్యంగా తమభావాలను వ్యక్తీకరించగల్గితే చాలునని అయన నిశదీకరించారు.

విశ్వవిద్యాలయాలలో వ్యావహారిక భాష వాడకాన్ని ప్రవేశపెడితేనే ఇది సాధ్యం కాగలదని అయన స్పష్టం చేశారు. తెలుగులో పాఠ్య పుస్తకాలను తయారు చేయడానికి విశ్వవిద్యాలయాలు, ప్రభుత్వమూ పూనుకోవాలని అయన అన్నారు.

అస్వాల్ భార్య పునర్వివాహం

టెక్సాస్, జూన్ 2— ప్రెసిడెంట్ కెనెడీ హత్య చేయబడి లమహాంగించిన వ్యక్తి లీహార్వే అస్వాల్డ్ భార్య మెరీనా అస్వాల్డ్ విన్న పునర్వివాహం చేసుకుంది.

పెండ్లికొడుకు టెక్సాస్ రాష్ట్రానికు చెందిన కెన్నెత్ జె. పోర్టర్, వైద్యశాస్త్ర కర్మాగారంలో పనిచేస్తున్నాడు.

మెరీనా అస్వాల్డుకు లీహార్వే అస్వాల్డ్ వల్ల ఇద్దరు పిల్లలు కలిగారు.

కెన్నెత్ జె. పోర్టర్ వయస్సు 27 సంవత్సరాలు. భార్యకు విడాకులు నిచ్చారు. తమకు ఇద్దరు కొడుకులు.

విద్యా సదస్సు

నిర్వహణకు హుజూరాబాద్ సమితిలో యోచన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హుజూరాబాద్, జూన్ 2— కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ సమితి ప్రధానోపాధ్యాయుల ప్రథమ సమావేశం ఇటీవల ఇక్కడ జరిగింది. బి. డి. ఓ. శ్రీ జవహర్ హుస్సేన్ అధ్యక్షత వహించారు. సమావేశంలో 96 మందికిగాను 80 మంది ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. శ్రీయుతులు శ్రీ మత్స్య గిరిస్వామి, వీరమల్లయ్య, కృష్ణమూర్తి నిరంజనాచారి, చంద్రస్వామి ఉపన్యసించారు.

సమితి స్థాయిలో విద్యావిషయం పరస్పర చర్చలు నిర్వహించడానికి తీర్మానించారు. శ్రీ వెంకటరెడ్డి వందన సమర్పణలో సభ సమాప్తమైనది.

డొమినికన్ రిపబ్లిక్‌లో తమచర్యలకు జాన్సన్ సమర్థన

న్యూయార్క్, జూన్ 2—

"డొమినికన్ రిపబ్లిక్ విషయంలో తాను తీసుకొంటున్న చర్యలను అమెరికా ప్రెసిడెంట్ శ్రీ జాన్సన్ సమర్థించారు.

తన చర్యలపై అమెరికాలో వచ్చిన విమర్శలను గురించి విన్న జాన్సన్ సత్రిలవారు అడిగిన ప్రశ్నలకు జాన్సన్ సమాధానమిస్తూ, డొమినికన్ రిపబ్లిక్ విషయంలో తాను తీసుకుంటున్న చర్యలు సమర్థనీయమైనవేనని చెప్పారు.

కొందరపాటు నిర్ణయాలతో కాంటో డొమింగోకు అమెరికన్ నావికా దళాలను పంపడం జరగలేదని, ప్రభుత్వంలోని అన్ని స్థాయిలలోగల అధికారుల సలహాలను అధారంగా తీసుకుని, తగు పరిశీలన జరిపిన అనంతరమే పైచర్య తైకొన్నామని శ్రీ జాన్సన్ పేర్కొన్నారు.

డొమినికన్ రిపబ్లిక్‌లో తిరుగుబాటు ప్రారంభమైన తర్వాత అయిదు రోజులగడువులో తాను 220 మందితో వ్యక్తిగతంగా మాట్లాడినట్టు. 85 శాతం మంది సమావేశాలలోను, 14 మంది లాటిన్ అమెరికన్ రాయబారులతోను సంప్రతించిన మీదట అమెరికా నావికా దళాన్ని కాంటో డొమింగోకు పంపడం జరిగిందని అయన తెలిపారు.

కాంటో డొమింగోలో అమెరికన్‌ల ప్రాణాలకు ప్రమాదం లేర్పడినదని అంకుచేత వెంటనే తగు సహాయం అందజేయాలని అక్కడి అమెరికన్ రాయబారి తెలిపినందువల్ల జాన్సన్ చెప్పారు.

డొమినికన్ వ్యవహారంలో అమెరికన్ రాజ్యాల సంస్థ చేసిన కృషిని ప్రశంసిస్తూ, భవిష్యత్తులో అమెరికన్ రాజ్యాల అంతరంగిక సైనిక దళాన్ని ఏర్పాటు చేయగలదని తాను ఆశిస్తున్నానన్నారు.

డొమినికన్ రిపబ్లిక్‌లో ఉద్రిక్త పరిస్థితి ఇంకా కొనసాగుతునే వున్నదని. రాజకీయ పరిష్కార సాధనకు అమెరికా రాజ్యాల సంస్థతో, అమెరికా తన సహాయాన్ని కొనసాగించగలదని అయన హామీ యిచ్చారు.

డొమినికన్ రిపబ్లిక్‌లో వున్న అమెరికా నావికా దళంలో మరి రెండువేలమంది స్వదేశానికి తిరిగి రావలసిందిగా ఆదేశాలు వచ్చినట్టు జాన్సన్ ప్రకటించారు.

ప్రధాని శ్రీ శాస్త్రి కెనడా పర్యటన

అట్టవా అధికారులు అధిక ప్రాధాన్యమిస్తున్నట్టు వార్త

న్యూయార్క్, జూన్ 2— శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి పర్యటన కోసం కెనడా ఆతురతతో ఎదురుచూస్తున్నదని అయన పర్యటన వల్ల ఇండియాతో వర్తమాన సంబంధాలు నెలకొల్పుకోవడం సాధ్యపడగలదని కెనడా అధికార వర్గాలవారు ఆశిస్తున్నట్టు పి.టి.ఐ. విలేకరి వ్రాస్తున్నారు.

ఇండియా, కెనడాల మధ్య ప్రత్యేకమైన సమస్యలు ఏవీలేనప్పటికి కెనడా నాయకులతో శ్రీ శాస్త్రి సమావేశాలకు కెనడా అధికారులు అధిక ప్రాముఖ్యత మిస్తున్నారు.

ప్రపంచంలో ఇండియాకుగల భౌగోళిక రాజకీయస్థానాన్ని కెనడా గుర్తించినదని, ఇండియా సమస్యల పట్ల కెనడాకు ఎప్పుడు మైత్రీభావం. సానుభూతి కలదని అధికారులు భావిస్తున్నారు.

శ్రీ శాస్త్రి కెనడాలో పర్యటించ అయిదు రోజులలోను అయనను ప్రధాని పియర్సన్‌తో సహా కెనడా నాయకులు కలుసుకొంటారు.

విద్యుత్ భార్య పునర్వివాహం

(1 వ పేజీ తరువాయి)

విద్యుత్తును అనుమతించడం జరగుతుందని మంత్రి చెప్పారు. అయితే దాన్ని కొంత కాలంవరకు మాత్రమే అనుమతించడం జరుగుతుంది. దాన్ని తర్వాత నిర్వచించడం జరుగుతుందని అయిన అన్నారు.

దొంగరవాణా అరికట్టడానికి చర్యలు

విద్యుత్ దొంగ రవాణాను అరికట్టడానికి పరిహద్దులలో సమర్థమైన చర్యలు తీసుకోవడం జరిగినదని అయన అన్నారు. జిల్లాల మధ్య విద్యుత్ రవాణా పిసోన్నిని సమర్థంగా అమలు జరపడానికి గట్టి చర్యలు తీసుకోవగలమని కూడా అయన తెలియజేశారు.

విద్యుత్తును నిరోధించడానికి ఏర్పాటు చేయబడిన ప్రత్యేక గూఢచారి శాఖ ఇటీవలి అంతరజిల్లా, అంతర్ రాష్ట్ర దొంగ రవాణాను నిరోధించడంలో ఎక్కువ కృషి చేయగలదని శ్రీ బలరామరెడ్డి చెప్పారు.

గడ్డు మాసాలలో హైదరాబాద్‌లో విద్యుత్ వినియోగానికి తగు విద్యుత్తును పుంపడానికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలను తీసుకొంటున్నదని వ్యవసాయ మంత్రి హామీ ఇచ్చారు.

మురక, మీటరకం క్షీణిస్తుంది మొత్తం 15 నేం టన్నులకు ఈ వరకే విద్యుత్ చేయడం జరిగినదని, ఇవి రెండు మాసాలు పరిపోగలదని అయన అన్నారు.

దీనితోపాటు రోజుకు 40, 50 టన్నుల వంతున విద్యుత్ చేస్తున్నట్టు అయన వివరించారు.

గడ్డుకాలంలో వినియోగానికి, "బటాపి" ముతకరకాన్ని సేకరించడానికి కూడా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నదని మంత్రి చెప్పారు.

ఇదివరకే పరంగల్లు, కరీంనగర్ జిల్లాలలో పనిచేలదున్నాయి విద్యుత్ చేయడం జరిగినదని తత్ఫలితంగా విద్యుత్ రవాణాను నిరోధించిన నష్టంలో నీటిని హైదరాబాద్‌కు సరఫరాచేయగలమని అయన చెప్పారు.

హైదరాబాద్‌కు చక్కెర కోటా హెచ్చింపు

మే 29 నుంచి ప్రారంభమైన చక్కెర సీజనులో హైదరాబాద్‌కు అదనంగా రెండు వందల టన్నుల చక్కెర కేటాయించినట్టు శ్రీ బలరామరెడ్డి చెప్పారు.

వినియోగదారులకు ఇచ్చే వందల కోటాలో కోత విధించినట్టు మంత్రి దృష్టికి తీసుకొనిరాగా ఆ కోటాలో కోత ఎంతకు విధించవలసి వచ్చిందో తనకు తెలియదని అయన అన్నారు.

వినియోగదారులకు కనీసం మామూలు కోటా లభ్యమయ్యేట్టు చూడగలమని మంత్రి హామీనిచ్చారు.

పెత్తందారు "కొరతకు కారకులు"

పల్లెలు :: బస్తీలు

జగ్గయ్యపేట : బ్రాహ్మణ బజారులో గల శ్రీ అంజనేయ దేవాలయంలో హనుమంత్ జయంతి హరికథ, పురాణాలు మూడు రోజులపాటు జరిగాయి.

హిందూపురం : ఈ నెల 20వ స్థానిక పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ జూనియర్ ఇంజనీర్ శ్రీ చంద్రశేఖరరెడ్డిని ఆదోనిలో అసిస్టెంట్ ఇంజనీర్‌గా అనంతపురానికి బదిలీ చేయబడిన సందర్భం పురస్కరించుకొని స్థానిక మునిసిపల్ ఇంజనీర్ శ్రీ బి. రామారావు అల్పాహార విందు ఏర్పాటు చేశారు.

సంద్యాల : ఇటీవల ఇక్కడ రోటరీక్లబ్ వత్తుల మహావేశం జరిగింది. శ్రీ వంకధారి పెద్దవెంగలరాయుడుశెట్టి, శ్రీ మేదరం మునియాన్యాంశెట్టి, శ్రీ అత్మకూరు మదర్సావశెట్టి, శ్రీ ఎణుకూరి శ్రీరాములుశెట్టి తమ రక్తాన్ని బ్లడ్ బ్యాంకికి దానం చేయడానికి విశ్వసించారు.

వేములవాడ : వేములవాడ రైతు యువజనుల సమావేశం వేములవాడ పంచాయతీ సమితి ఉపాధ్యక్షులు శ్రీ బి. నారాయణ నాయక్వాడ జరిగినది. శ్రీ గుమ్మి వల్లయ్య, శ్రీ ఆర్. కొండయ్య, శ్రీ బి. నారాయణ మాట్లాడారు. పెద్ద విషయాలపై గ్రామ పంచాయితీ అభివృద్ధికై విస్తారంగా జరుగవలసి ఉన్నవి.

ఆసపర్తి: ఈ నెల 22 తేదీనవరుతుకలూరు గ్రామంలో వరుగుబాటివృద్ధి ఉపకేంద్రం కొరకు భవన ప్రారంభోత్సవం దివ్యశ్రీ డైరెక్టరే జరిగింది. ఈ సందర్భంలో ఏర్పాటైన సభకు శ్రీ పుంజపల్లి సత్యనారాయణమూర్తి అధ్యక్షత వహించారు. శ్రీ పసాల రామారెడ్డి, డాక్టర్ జి. వి. జి. కృష్ణమూర్తి, శ్రీ జాలి కొరయ్య, డాక్టర్ ఎన్. ప్రభాకరరావు ప్రసంగించారు. డాక్టర్ కె. అచ్యుత రామారావు సభకు వందనములు గేయాలు రాసి పాడారు. శ్రీకేతల జానకీమూర్తి వందన సమర్పణంతో సభ ముగిసింది.

గుంటూరు : శ్రీ హనుమాన్ జ్యోతిషాలయం పక్షాన అంజనీ ప్రెసలిస్టు శ్రీ మల్లాప్రగడ లక్ష్మణరావుని సత్కరించి హనుమజ్జయంతి ఉత్సవాలు ఈనెల 24, 25, 26 తేదీలలో గుంటూరు అరండల్ పేటలో ప్రత్యేకంగా నిర్మించబడిన మందిరంలో అతి వైభవంగా జరపబడినవి. శ్రీ పాటిబండ వెంకటప్పయ్య అధ్యక్షతన జరిగిన సభలో ఆంధ్రప్రదేశ్ అస్తానకవి శ్రీ కోలా కృష్ణారావు ఉపన్యసించారు.

కాకినాడ : గత నెల 16వ తేదీనాడు విశాఖపట్నం జిల్లా కలెక్టర్ శ్రీ ఎన్. ఆదినారాయణ అరకులోయలో కాఫీ కమిటీ గ్రామ పరిశ్రమల కార్యక్రమం ప్రారంభించారు. వి. వి. ఓ శ్రీ కమలాకరరావు పంచాయతీ సమితి అధ్యక్షులు, కమిటీ అగ్రనైజర్ శ్రీ పి. హెచ్. సుందరరావు ప్రసంగించారు.

మార్కాపురం: తహశీల్దార్ శ్రీ ఎం. రంగయ్యరెడ్డి కృష్ణాజిల్లా జగ్గయ్యపేటకు ప్రమోషన్‌పై డిప్యూటీ కలెక్టర్‌గా బదిలీ అయిన సందర్భంలో శ్రీ కొప్పుకవు వెంకట కృష్ణమిలియం పరనాలయంలో అల్పాహార విందు చేశారు.

పార్వతీపురం : పరజపాడు గ్రామంలో సమితి ప్రెసిడెంట్ శ్రీ అప్పిరెడ్డి జోగినాయుడు గుమ్మడిపేట చివరూర్మిళ్ళపు వ్యవసాయ సంఘం సమావేశం జరిపించారు. సమితి 56 గ్రామాలలో వున్న వృత్తి కోల్పోయిన వ్యవసాయదారుల పక్షాన వచ్చి ప్రభుత్వంవారిని వ్యక్తిగత యజమానులు ఇప్పించమని తీర్మానించారు.

కొయ్యలగూడెం : గవర్నర్ వరం గ్రామంలో డాక్టర్ తానికి వెంకటరత్నంచే నడుపబడుతున్న ప్రజావైద్యశాల వద్దకొండవ వార్షికోత్సవం డాక్టర్ జె. బి. రాజేంద్ర ప్రసాదరెడ్డి అధ్యక్షతన మొన్న వైభవోపేతంగా జరిగినది. సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ వరసింహారావు పక్షాన ప్రారంభించారు. సభలో రాజారావుపరాజా వెంకటసత్యరాజా, శ్రీ కంభంమొట్టు పెదరామారావు, శ్రీ బి. పి. వెంకటేశ్వర్లు, శ్రీ అవిపెద్ది శేషయ్యశర్మ, డాక్టర్ బందిగుప్తాపు సూర్యనారాయణ, డాక్టర్ హరనాథబాబా మాట్లాడారు.

నంద్యాల తంతి ఉద్యోగుల సంఘం

నూతన కార్యవర్గం ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నంద్యాల, జూన్ 2— స్థానిక హెడ్ పోస్టాఫీస్ కార్యాలయంలో శ్రీ టి. సుందరరాజు అధ్యక్షతన అఖిలభారత తంతి, టెలిఫోన్ ఉద్యోగుల పోస్టుమన్ నాగవర్గ తదితర ఇండి ఉద్యోగుల సంఘ సభ్యుల మొన్న సమావేశమై ఈక్రింది నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు: అధ్యక్షులు : శ్రీ టి. సుందరరాజు, ఉపాధ్యక్షులు: శ్రీ క్యామారావు, కార్యదర్శి : శ్రీ ఎస్. ఎ. గఫూర్, సహాయ కార్యదర్శులు: శ్రీ ఎస్. ఇమామ్ సాహెబ్, శ్రీ ఎస్. అప్పన్న, శ్రీ ఎస్. వెంకటరెడ్డి, కోశాధికారి: శ్రీ ఎస్. తాహర్, సహాయ కోశాధికారి : శ్రీ పి. పి. సుబ్బయ్య, ఆడిటర్ : శ్రీ పయ్యాజ్ అహమ్మద్.

"వేతన సంఘంలో ప్రాతినిధ్యం ఇవ్వాలి"

కాకినాడలో ఎన్. జి. వో.ల అభ్యర్థన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాకినాడ, జూన్ 2— ఇటీవల ఇక్కడ జరిగిన ఎన్. జి. వో.ల సమావేశానికి జిల్లా కలెక్టర్ శ్రీ అనముల్లా వయీస్ ప్రారంభోత్సవం చేశారు. రాష్ట్ర ఎన్. జి. వో.ల సంఘం అధ్యక్షులు శ్రీ ఎ. శ్రీరాములు అధ్యక్షత వహించారు. జిల్లా సంఘం కార్యదర్శి శ్రీ ఎతిరాజు వారి స్వాగతం చెప్పారు. రాజమండ్రి, కాకినాడలలో ఎన్. జి. ఓ. హోమ్సును అనివృద్ధివరచడానికి రు 17 వందలను మంజూరుచేసినందుకు సంఘం తరపున కలెక్టర్‌కు శ్రీ గిడ్డి కృతజ్ఞతలెలిపారు.

శ్రీ వయీద్ తన ప్రారంభోపన్యాసంలో ప్రజలు ఎన్నుకున్న జాతీయ ప్రభుత్వమే పరిపాలిస్తున్నదని ఎన్. జి. వోలు గుర్తించాలన్నారు. ప్రభుత్వానికి ఉన్న వనరులు పరిమితమైనవన్నారు. దేశం పాకిస్తాన్, చైనాల దురాక్రమణలను ఎదుర్కొంటున్న తుదసమయంలో ప్రభుత్వాన్ని చిక్కులలో పెట్టడం ఉచితమా అనే విషయాన్ని ఎన్. జి. వోలు పునరాలోచించాలన్నారు.

శ్రీ ఎ. శ్రీరాములు తన అధ్యక్షోపన్యాసంలో, వందవర్ష ప్రణాళికలను అమలు జరిపిన తరువాత దేశవంతులు మరింత ధనవంతులు, బీదవారు మరింత బీదవారు అయ్యారని అన్నారు. ప్రజాస్వామ్యం, సోషలిజంలంటి పదాలు కడుపు నిండని వ్యక్తులను ఉత్సాహపరచలేవన్నారు. తక్కువజీతంతీసుకొంటున్న ప్రభుత్వోద్యోగులకు ప్రమోషన్ పరిస్థితులలో విఫలమైనట్లుగా బ్రతకడం సాధ్యమేనా అని ప్రశ్నించారు. ప్రభుత్వం తన బాధ్యతను నిర్వర్తించకుండా తప్పించుకొనడానికి ప్రయత్నిస్తున్న దన్నారు. రూపాయి విలువను రక్షించాలని తాము కోరుతున్నామన్నారు. వేతన సంఘంలో తమ ప్రతినిధికి స్థానమివ్వాలని, తాము ప్రభుత్వాన్ని చిక్కులలో పెట్టడంగాక, తమ జీవనాలను ప్రభుత్వం దృష్టిలోనుంచుకొన్నామని అయన అన్నారు. కార్యదర్శి శ్రీ ఎతిరాజు వారి నివేదికను చదివారు. కోశాధ్యక్షులు శ్రీ బి. హెచ్. వి. సుబ్బారావు ఆడిట్ అయిన జాబితా సమర్పించారు. శ్రీ వై. రామచంద్రమూర్తి వందనసమర్పణ చేశారు.

హిందూపురంలో డీజెల్ మూసివేత

హిందూపురం, జూన్ 2—ఎస్సో, బర్మా షెల్, కాల్టెక్స్ కంపెనీల మంచి డీజెల్ మూసివేత ఇక్కడ పరపరా కావడంలేదు. ఇండియన్ ఆయిల్ కంపెనీ వరపరా చేసిన డీజెల్ మూసివేత హెచ్చు ధరకు కొనవలసి వస్తున్నది. దీని వలనమై పత్రికల చర్యలు గైకొనాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.

కవుతరం

కవుతరం : కవుతరంలో మహిళామండలి సహాయోద్యమం ఇటీవల బందరు మహిళా మండలి సభ్యురాండ్రచే చెప్పబడిన "బురకథ" తదనంతరం జైహింద్ ఆర్ట్ థియేటర్స్ వారిచే "పరీక్ష" నాటకం ప్రదర్శింపబడినది.

అంబాజీపేట : సి. టి. ఐ. శ్రీ బి. బాలయ్య నాయుడు ఇటీవల పదవీవిరమణ అయిన సందర్భంలోను, కొత్తగా వచ్చిన శ్రీ ఆర్. శ్రీనివాసన్ గౌరవార్థం పాత గన్నవరం పర్తక సంఘంవారు మొన్న పీడ్కోలు, సన్మానసభ జరిపారు. శ్రీ బళ్ళ శ్రీరాములు అధ్యక్షత వహించారు. పర్తక సంఘం తరపున శ్రీ వందవుపీడి రామయ్య, శ్రీ ఎతం కొండలరావు శుభాకాంక్షలు స్వాగతం చెప్పారు. కవ్వినర్ శ్రీ అక్కల వర్వేశ్వరరావు పరిచయ ప్రసంగం చేశారు. శ్రీ శ్రీరాములు ప్రసంగించిన తరువాత బదిలీ అయిన శ్రీబాలయ్యనాయుడు కొత్తగా వచ్చిన శ్రీ ఆర్. శ్రీనివాసన్ కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ అక్కల వర్వేశ్వరరావు వందనసమర్పణ చేశారు.

ఏలూరు జాతీయ ప్రెస్ వర్కర్స్ యూనియన్

ఏలూరు, జూన్ 2— గత నెల 28 వ తేదీన ఇక్కడ జిల్లా కాంగ్రెస్ భవనంలో జాతీయ ప్రెస్ వర్కర్స్ యూనియన్ 20 వ వార్షికోత్సవం జరిగింది. శ్రీ పై. రామారావు అధ్యక్షత వహించారు. శ్రీ అముదాల అవ్వలస్వామి జండా ప్రతిష్ఠాపన చేశారు. కార్యదర్శి నివేదిక శ్రీ బి. రంగారావు చదివిన పిదప వర్కర్స్ యూనియన్‌ను గురించి శ్రీయుతులు కమ్ముల సుబ్బయ్య, మాలేపెంకట నారాయణ, కె. సత్యనారాయణ ప్రభృతులు ప్రసంగించారు.

ఈ క్రింది మూడవ కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు : ప్రెసిడెంట్ : శ్రీ గొట్టపర్తి వీరాస్వామి, వైస్ ప్రెసిడెంట్: ఇ. కుప్పుస్వామి. జనరల్ సెక్రటరీ : శ్రీ బి. రంగారావు. అసిస్టెంట్ సెక్రటరీ : శ్రీ కె. శీతారాము. ఆర్గనైజింగ్ సెక్రటరీ : శ్రీ టి. కోటేశ్వరరావు, ట్రెజరర్ : శ్రీ దాసరి వెంకటరత్నం.

సంద్యాలలో సర్కస్

సంద్యాల, జూన్ 2— గత నెల 28 వ తేదీనుంచి ఇక్కడ గ్రేట్ ఓరియంటల్ సర్కస్ ప్రదర్శనం ప్రారంభించబడింది. ఇక్కడ ఇంతపెద్ద సర్కస్ ప్రదర్శించడం ఇదే ప్రథమం. సర్కస్ మేనేజ్‌మెంట్‌వారు పట్టణంలోని ముఖ్య అతిథులకు ప్రదర్శనం చూపించారు.

ఆకాశవాణి

శుక్రవారం, జూన్ 4

[శక 1887 జ్యేష్ఠ 14]

విజయవాడ

357.1 మీ [840 కిలో సై]

ఉ॥ 6.30 కలోదయం, 6.40 ఆంగ్లంలో వార్తలు. 6.45 భక్తిరంజని (హైదరాబాద్ నుంచి రిలే), 6.55 సూక్తిముక్తావళి. 7.00 తెలుగులో వార్తలు, 7.15 ఈ నెల పాట, 7.20 గాంధీమార్గం, 7.45 చల్లపల్లి కృష్ణమూర్తిశాస్త్రి. 8.00 ఆంగ్లంలో వార్తలు 8.15 లలితసంగీతం(హైదరాబాద్‌నుంచిరిలే) 8.30 హైదరాబాద్ ఎ వలె, మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 వనితావాణి, 1.50 తెలుగులో వార్తలు, సా॥ 6.00 స్థానిక ప్రకటనలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.15 ప్రస్తుతాంశం (హైదరాబాద్ నుంచి రిలే), 6.20 గ్రామస్థుల కార్యక్రమం, 7.00 తెలుగులో వార్తలు. 7.15 గ్రామస్థుల కార్యక్రమం. 7.30 జయభేరి (మద్రాస్ నుంచి రిలే). 7.45 వరగీత కచేరి (మద్రాస్ నుంచి రిలే), 8.55 నేటివిశేషం, 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.25 విరామ సంగీతం, 9.40 సాహిత్యవీచిక, 9.35 చల్లపల్లి కృష్ణమూర్తిశాస్త్రి, 10.30 ఆంగ్లంలో వార్తలు, 10.35 వాతావరణ సూచన, జన గణ మన; ప్రసార సమాప్తి.

హైదరాబాద్ — ఎ

405.4 మీ [740 కిలో సై]

ఉ॥ 6.30 సుప్రభాతం, 6.40 ఆంగ్లంలో వార్తలు. 6.45 భక్తిరంజని, 6.55 సూక్తిముక్తావళి. 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంకీర్తనం, 7.20 గాంధీమార్గం, 7.45 గోవిందరావు దంపతులు : భజనలు. 8.00 ఆంగ్లంలో వార్తలు, 8.15 ఆకాశవాణి గాయని గాయకవృందం, 8.30 పిహెచ్. బాక్కర్, మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం (విజయవాడ నుంచి రిలే) 1.00 వనితావాణి (విజయవాడనుంచిరిలే). 1.50 తెలుగులో వార్తలు, 2.00 చిత్రసీమ, 2.20 వర్దాలాయ్, కరాడికర్. సా॥ 6.00 స్థానిక ప్రకటనలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.15 ప్రస్తుతాంశం. 6.20 హైదరాబాద్ బి వలె, 7.00 తెలుగులో వార్తలు. 7.15 హైదరాబాద్ బి వలె, 8.55 నేటి విశేషం, 9.00 ఆంగ్లంలో వార్తలు. 9.30 సాహిత్యవీచిక (విజయవాడనుంచి రిలే), 9.45 గోవిందరావు దంపతులు : 10.30 ఆంగ్లంలో వార్తలు. 10.35 వాతావరణ సూచన, జన గణ మన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ — బి

39.42 మీ [3355 కిలో సై]

ఉ॥ 6.30 హైదరాబాద్ ఎ వలె, 8.00 హైదరాబాద్ ఎ వలె, మ॥ 12.30 హైదరాబాద్ ఎ వలె, 2.10 గానసుధ, సా॥ 6.00 హైదరాబాద్ ఎ వలె, 6.20 గ్రామస్థుల కార్యక్రమం, 7.00 తెలుగులో వార్తలు, 7.15 గ్రామస్థుల కార్యక్రమం, 7.30 జయభేరి, 7.45 కరాటు సంగీత కచేరి (మద్రాస్ నుంచి రిలే), 8.55 హైదరాబాద్ ఎ వలె, 9.15 జరుగుతున్న సంఘటనలు, 9.30 హైదరాబాద్ ఎ వలె, 9.45 సినిహెచ్. ధాస్కర్, 10.30 హైదరాబాద్ ఎ వలె, 10.35 వాతావరణ సూచన; జన గణ, మన; ప్రసార సమాప్తి.

మద్రాస్ — ఎ

416.7 మీ [720 కిలో సై]

ఉ॥ 6.45 మంగళగానం, 7.30 గాంధీ అంజలి, 7.55 విరామసంగీతం, 8.00 మధురగీతం, మ॥ 1.00 హిందుస్థానీ సంగీతం. 1.30 గానమంజరి. 1.50 గీతమంజరి. సా॥ 5.40 పి. మువిరత్నమ్మ. 7.45 మద్రాస్ బి వలె, 8.55 విరామసంగీతం 9.00 వాద్యగోష్ఠి. 9.15 కదంబం, 9.45 సంగీతామృతం, 10.33 వాతావరణ సూచన, జన గణ మన; ప్రసార సమాప్తి.

మద్రాస్ — బి

211.3 మీ [1420 కిలో సై]

ఉ॥ 6.40 ఆంగ్లంలో వార్తలు. 6.45 మద్రాస్ ఎ వలె, 7.00 తెలుగులో వార్తలు. 7.15 వంగీతమంజరి, 7.30 కథాయ్యార్ ఎస్. పిళ్ళాంగారం పిళ్ళ: నాదస్వరం, 8.00 ఆంగ్లంలో వార్తలు, మ॥ 12.00 కార్మికుల కార్యక్రమం, 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.40 గీతమంజరి, 1.50 తెలుగులో వార్తలు సా॥ 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.20 స్థానిక ప్రకటనలు బాణీయ్య వార్తలు (ఆంగ్లం), 6.35 పి. మువిరత్నమ్మ, 7.00 తెలుగులో వార్తలు 7.15 ఇతరప్రాంత సంగీతం, 7.30 జయభేరి, 7.45 మనక్కాల్ ఎస్. రంగరాజన్. 8.55 నేటి విశేషం, 9.00 ఆంగ్లంలో వార్తలు. 9.40 విరామసంగీతం, 10.30 ఆంగ్లంలో వార్తలు, 10.35 జన గణ మన; ప్రసార సమాప్తి.

వడగాడ్పులు తగ్గడం లేదు

మంచినీటి యెద్దడి

—ఏలూరులో ప్రజల అవస్థలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి) ఏలూరు, జూన్ 2—

గత మూడు నాలుగు రోజులుగా ఇక్కడ వడగాడ్పులు ఉధృతంగా ఉన్నాయి. ఉదయం ఎనిమిది గంటలనుంచి ప్రారంభమవుతున్నా ఈ గాడ్పులు రాత్రివరకు తగ్గడంలేదు. జనం ఇల్లువిడిచి బయటకు రావడం కష్టంగా ఉన్నది. పసిపిల్లలు సొక్కిపోతున్నారు. వృద్ధులు ఆపసోపాలు పడుతున్నారు.

ఇలా వుండగా పట్టణంలో వున్న నీటి ఎద్దడి కారణంగా ముఖ్యంగా కొత్తపేట మొదలయిన ప్రాంతాలనుంచి స్త్రీలు, బాలింతలు వృద్ధులు పయిరం ఒక్కొక్కరు మూడు నాలుగు బిందెలతో సుమారు మైలుదూరం మిట్టమధ్యాహ్నం మండుటెండలో వడదెబ్బకు గురవుతున్న దృశ్యాలు హృదయ విదారకంగా వున్నాయి. ఏ వంపువద్ద చూచినా ఎప్పుడూ డజన్లకొద్దీ బిందెలతో స్త్రీలు గుమిగూడి వుంటున్నారు. రాత్రి 12 గంటలనుంచి వరలింతా ఎడతెరిపి లేకుండా స్త్రీలు అలా నిలువుకాళ్ళతో వుండవలసి వస్తున్నది.

నీటి వంపులు చాలక ఇండ్లకొకటి ప్రయత్నించు వంపుల వద్దకూడా అనేకమంది క్రోచుకుపోతున్నారు. ముఖ్యంగా పట్టణంలో ఉదయం 8.10 గంటల మధ్య నీటి వస్తయి లేకపోవడం. 10 మరలి 12 గంటల వరకు వస్తయి జరగడం క్రమంగా చాలా అసౌకర్యంగా ఉంది.

పట్టణంలో శీఘ్రమైన వడగాల్పులు, అస్వైన ఈ నీటి ఎద్దడితో స్త్రీల స్థితి దారుణంగా వుంది.

నెల్లూరుజిల్లా గ్రామాలలో అగ్నిప్రమాదాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నెల్లూరు, జూన్ 2— నెల్లూరు జిల్లాలో అగ్నిప్రమాదాలు గత వారంగా రోజురోజుకూ అధికమవుతున్నాయి. ఈ నెల ఒకటవ తేదీన బుచ్చిరెడ్డిపాలెం గిరిజ టాకీస్ ప్రాంతంలో రెండు ఇండ్లు కాలిపోయాయి. దాదాపు 500 రూపాయల ఆస్తినష్టంకలిగినట్లు తెలుస్తున్నది. ఇందుకూరుపేట మండలం ఏరియాలో పొన్నూరు గ్రామంలో గడ్డివాము, ఇల్లు, కొట్టం కాలిపోయాయి. కోవూరులో మూడు ఇండ్లు దగ్ధమయ్యాయి. దాదాపు 800 ఆస్తినష్టం కలిగి వుండవచ్చునని జిల్లా ఫైర్ ఆఫీసర్ శ్రీ ఎం. వి. ఆర్. ప్రసాద్ విలేకరులకు తెలిపారు.

అగ్నిప్రమాదాలు జరిగిన ప్రాంతాలలో శ్రీ ఆనం వెంకటరెడ్డి, శ్రీ ఆనం సంజీవరెడ్డి, శ్రీ ఎన్. పాకిస్తాన్‌రెడ్డి, శ్రీ ఆర్. సుబ్బారామిరెడ్డి, శ్రీ రామలింగారెడ్డి తదితర జిల్లా అధికారులు, అధికారులు సహాయ ఏర్పాట్లు చురుకుగా చేస్తున్నారు.

సుద్దపల్లి

సుద్దపల్లి, జూన్ 2—గుంటూరు తాలూకా సుద్దపల్లిగ్రామంలో మొన్న మధ్యాహ్నం అగ్నిప్రమాదం సంభవించి హరిజనవాడలోని 20 ఇండ్లు, రెండు గడ్డివాములు, గేదె, బండి అహుతయ్యాయి. నాలుగువేల రూపాయల కరెన్సీ తగులబడింది. గుంటూరు అగ్నిమాపక దళంవారు వచ్చి మంటలను అదుపులోకి తెచ్చారు.

కొత్తపేట

అవనిగడ్డ, జూన్ 2—కృష్ణాజిల్లా అవనిగడ్డతాలూకా కొత్తపేటలో మొన్న సాయంత్రం అగ్నిప్రమాదం జరిగి ఏడు గృహాలు కాలిపోయాయి. వచి బస్తాల అవరాలు, అయిదు వందల రూపాయల నగదు, నిత్యవైన సామానులు దగ్ధమయ్యాయి. జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు శ్రీ మండలి వెంకటకృష్ణారావు, సమితి అధ్యక్షులు శ్రీ అన్నపరెడ్డి సత్యనారాయణ తదితరులు బాధితులను పరామర్శించారు.

అద్దంకివారిపాలెంలో ఘోర అగ్నిప్రమాదం

ఒక వృద్ధస్త్రీ మృతి : వందలాది గొడ్లు అగ్నికి ఆహుతి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రేవల్లె, జూన్ 2—గత నెల 30 వ తేదీ రాత్రి ప్రమాదవశాత్తు అద్దంకివారిపాలెంలో ఒక పూరిల్లు అంటుకొని ఆ గ్రామంలోగల 200 ఇండ్లకు 175 ఇళ్ళు అగ్నికి ఆహుతి అయ్యాయి. రైతులు దాచ్చి వంటను పురులలోను, ఇండ్లలోను విల్వ చేసికొన్న సుమారు 1 500 బస్తాల ధాన్యం దగ్ధమయ్యాయి. 60 సంవత్సరాలు గల ఒక వృద్ధురాలు అగ్నిప్రమాదంలో చనిపోయినది. పాతిక వళువులు నష్టపోయాయి. గ్రామస్థులు నిరాశ్రయులయ్యారు. సుమారు లక్షల రూపాయల మేరకు ఆస్తి నష్టమయినది. రాత్రి ప్రారంభించిన అగ్ని, పడగాడ్పుల ఉధృతం వల్ల మర్నాటి మధ్యాహ్నం వరకు తాండవమాడింది.

రేవల్లె తాలూకాకు కేంద్రమయినప్పటికి ఇక్కడ అగ్నిమాపక దళం లేని లోటువల్ల, ప్రమాదం సంభవించిన మర్నాడు మధ్యాహ్నానికి ఫైర్ ఇంజన్ తెనాలినుంచి వచ్చి మంటలను అదుపులోకి తెచ్చింది.

ఉల్లిపాలెం

ఉల్లిపాలెంలో మొన్న అగ్నిప్రమాదం జరిగి సుమారు 25 ఇండ్లు దగ్ధమయ్యాయి.

ఆంధ్రప్రదేశ్ చతుర్థ యువజన మహాసభలు

ఆహ్వాన సంఘం విజ్ఞప్తి

విజయవాడ, జూన్ 2— ఆంధ్రప్రదేశ్ యువజనసంఘం ఆధ్వర్యంలో మహాసభలు ఈనెల 11, 12, 13 తేదీలలో జరుగుతాయని, మహాసభలు విజయవంతంగా కొనసాగడానికి విరాళాల రూపంలోను, ఇతర రకాల విరివిగా తోడ్పడవలెనని ఆహ్వాన సంఘం తరపున కార్యదర్శి శ్రీ చలసాని వెంకటరత్నం నేడు విజ్ఞప్తి చేశారు.

మూడు రోజులపాటు జరిగే ఈ మహాసభలలో జాతీయ, అంతర్జాతీయ సామిక, ఆర్థిక సమస్యలపై చర్చలు జరుగుతాయి. నాయకుల ప్రసంగాలు, ప్రముఖ కళాకారుల వైజ్ఞానిక ప్రదర్శనలు వుంటాయి. ఈ సందర్భంలో ఏర్పడిన ఆహ్వానసంఘానికి మునిసిపల్ చైర్మన్ శ్రీ ఎస్. ఎం. ఎ. ఖుద్దూస్ అధ్యక్షులు, శ్రీ కె. వి. చలపతిరావు కోశాధ్యక్షులు, శ్రీ కొల్లి నాగేశ్వరరావు, శ్రీ ఇ. నాగేశ్వరరావు సహకార్యదర్శులు, ఉపాధ్యక్షులుగా శ్రీయుతులు ఏ. జి. పెద్దీ, పొన్నం వీరరాఘవయ్య, డాక్టర్ జంధ్యాల దక్షిణామూర్తి, డాక్టర్ ఎన్. సత్యనారాయణ, డాక్టర్ ఎన్. సుదర్శనరావు, కె. కత్యనారాయణ, ఎన్. రామారావు, కాట్రగడ్డ రాజగోపాలరావు, వెల్లంకి విశ్వేశ్వరరావు, కొల్లి రామలింగేశ్వరరావు వున్నారు.

అహ్వానసంఘం కార్యాలయం ఏలూరు రోడ్ ప్రక్కన విశాలాంధ్ర ప్రచురణాలయం షో రూమ్‌కు ఎదురుగా గల మేడపై ఏర్పాటు చేయబడింది.

గుంటూరు రోటరీ క్లబ్ సమావేశం

గుంటూరు, జూన్ 2 — "ఎన్నికలలో విపరీతంగా డబ్బు ఖర్చుపెట్టి శాసకీయాధికారాన్ని పొందడానికి ప్రయత్నిస్తున్నంత వరకు ఈ దేశానికిముక్తి లేదు"అని కేంద్ర సమాచార మంత్రి శ్రీ కె. రమణయ్య స్థానిక రోటరీ క్లబ్ సమావేశంలో మాట్లాడుతూ అన్నారు. పంచాయతీ సమితి ఎన్నికలలో కూడా లక్షల కొంది రూపాయలను ఖర్చు పెట్టడం చాలా ఆశ్చర్యకరమన్నారు.

మునిసిపల్ ఆఫీసు ఇంకన్ వద్ద ట్రాఫిక్ లైట్లను అయన ప్రారంభోత్సవం చేశారు. క్లబ్ చేస్తున్న సాంఘిక సేవను ప్రశంసించారు.

క్లబ్ అధ్యక్షులు శ్రీ ఎ. వానుదేవరావు ముఖ్య అతిథికి స్వాగతం చెప్పారు. క్లబ్ కార్యకలాపాలపై వివేచనను వదిలారు.

పి. వి. వరసింహారావు వ్యక్తిగత సెక్రటరీ క్రమాలు క్రమదర్శకులు నడుపుతారు.

జపాన్ పద్ధతి వ్యవసాయ ప్రదర్శన క్షేత్రం

బాపట్లలో బలరామరెడ్డిచే ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి) బాపట్ల, జూన్ 2—

భారత, జపాన్ దేశాలు చేసుకున్న రెండవ ఒడంబడిక ప్రకారం ఇక్కడ ఏర్పాటైన జపాన్ పద్ధతి వ్యవసాయ ప్రదర్శనా క్షేత్రానికి వ్యవసాయ మంత్రి శ్రీ బలరామరెడ్డి ఇటీవల ప్రారంభోత్సవం చేశారు.

జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ మేదూరి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. వ్యవసాయ శాఖ డైరెక్టర్ శ్రీ టి. వి. రెడ్డి పరిషత్తులకు స్వాగతం చెప్పారు. ప్రాజెక్టు నాయకులు శ్రీ హెచ్. నాను ఉపన్యసించారు.

జపాన్ బృందం సాంకేతిక విజ్ఞానం వల్ల వ్యవసాయ క్షేత్రం ఉత్పత్తి పెరుగగలదని శ్రీ టి. వి. రెడ్డి అన్నారు. జపాన్‌లో అమలరించే వ్యవసాయ పద్ధతులను ఇక్కడి వ్యవసాయదారులకు పేర్పదానికై తాము చేసే కృషిలో సహకరించవలసినదని జపాన్ బృందం నాయకులు విజ్ఞప్తి చేశారు.

పరిశోధనవల్ల అనేక రకాల ధాన్యం విత్తనాలు తయారైనాయని శ్రీ బలరామరెడ్డి అన్నారు. బియ్యం వ్యాపారంలో బ్లాక్ మార్కెట్‌ను గురించి ప్రస్తావిస్తూ, స్వార్థపరులు ఆ పరిస్థితులను దుర్వినియోగించుకోవాలని చూస్తున్నారని అన్నారు. దీని నివారణకు తగిన చర్యలు తీసుకొనగలవని వాగ్దానం చేశారు.

ఆంధ్రప్రదేశ్ సుగాలి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

కోదాడ, జూన్ 2— ఆంధ్రప్రదేశ్ బంజారా లంబాడ (సుగాలి) సంఘం సర్వ సభ్య సమావేశం శ్రీ ఎం. జీవలానాయక్ అధ్యక్షతన నల్గొండ జిల్లా హుజూర్‌నగర్ తాలూకా కోదాడలో ఇటీవల జరిగింది. ఈ క్రింది వారిని కార్య నిర్వాహకవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు: ప్రెసిడెంట్: శ్రీ ఎం. జీవలానాయక్, వైస్ ప్రెసిడెంట్స్: శ్రీ పి. లక్ష్మణ్, శ్రీ బి. తోగానాయక్, జనరల్ సెక్రటరీ : శ్రీ బి. లాలింగ్, అసిస్టెంట్ సెక్రటరీ : శ్రీ బి. హరిక్రిష్ణ నాయక్, ఆర్గనైజింగ్ సెక్రటరీ: శ్రీ బి. లింగానాయక్, ట్రెజరర్ : శ్రీ ఎ. జగన్నాయక్, ఆడ్వయిజర్ : శ్రీ మణిలాల్ నాయక్; మరి కొందరు సభ్యులు.

హరిజన దినోత్సవం

ఏనుగువల్లిలో నిర్వహణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

అంబాజీపేట, జూన్ 2— పాత గన్నవరం పంచాయతీ సమితివారి ఆధ్వర్యాన ఏనుగువల్లి గ్రామంలో హరిజన దినోత్సవం ఇటీవల జరిగింది. సాంఘిక విద్య విస్తరణ శాఖాధికారి శ్రీ ఎమ్. సూర్యారావు హరిజన దినోత్సవ ప్రాముఖ్యాన్ని వివరించారు. కేర్ సంస్థ సహాయంతో నడవబడుతున్న మధ్యాహ్న భోజన పథకాలు, ఇతర హరిజన సాంఘిక పథకాలు గురించి బి. డి. ఓ. శ్రీ వింజమూరి వరకుమార్ వివరించారు. విద్యావిస్తరణాధికారి శ్రీ వి. నారాయణమూర్తి, సమితి సభ్యులు శ్రీ దుర్గారామారావు ప్రసంగించారు. పంచాయతీ అధ్యక్షులు శ్రీ పేరిచర్ల బలిరాజు సభాధ్యక్షులు వహించారు.

భట్నవిల్లి

అమలాపురం పంచాయతీ సమితి అధ్యర్యాన భట్నవిల్లి గ్రామంలో హరిజన దినోత్సవం నిర్వహించబడింది. ఈ సందర్భంలో జరిగిన సభకు ఇన్ చార్జి బి. డి. ఓ. శ్రీ కె. ఎ. పేర్నాథనాయకులు అధ్యక్షత వహించారు. ఎస్. ఇ. ఓ. శ్రీ ఎస్. పై. హుస్సేన్. సహకార నిపుణులు శ్రీ కె. సత్యనారాయణ, శ్రీ పరిశ్రమాధికారి శ్రీ కె. సూర్యారావు పంచాయతీ సర్పంచ్ శ్రీ కొండ్రు రాగేశ్వరరావు హరిజనులకు ప్రముఖ్యం కలగజేస్తున్న సౌకర్యాలను గురించి అవగాహన కలిగించారు. మున్సిపల్ కమిషనర్ శ్రీమ

కోయంబత్తూర్ బాస్కెట్‌బాల్ :

దక్షిణ రైల్వే విజయం

కోయంబత్తూర్, జూన్ 2— నాలుగవ జాతీయ 5 బాస్కెట్ బాల్ పోటీలలో మొన్న దక్షిణ రైల్వే జట్టు గెలిచింది.

మొన్న జరిగిన పోటీలో రైల్వేస్ జట్టు ఇంటర్‌గ్రల్ కోచ్ ఫ్యాక్టరీ (పెరంబూర్)పై 94-64 తేడాతో ఓడించింది.

విజేతగా నిలిచిన ఎస్. జి. వెల్లాలతీ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ టి. ఆర్. దామోదరన్ బహుమతులు అందజేశారు.

1964—65 సంవత్సరంలో నీలగిరిలో జరిగిన మొత్తం వసూళ్లు 24,33 కోట్ల రూపాయలకు మించినట్లు మే 31 న రేడియో పాల్మాలో అధికార ప్రకటించి చెప్పారు.

బంగారం ధరలు

బంగారం	10 గ్రాం	39.20
వెండి	1 కిలో (వెండి)	87.75

క్రికెట్ :

మొదటి టెస్టులో ఇంగ్లండ్ విజయం

బర్మింగ్‌హామ్, జూన్ 2— నిన్నటితో ముగిసిన మొదటి క్రికెట్ టెస్టు పోటీలో ఇంగ్లండు జట్టు న్యూజిలాండ్‌ను తొమ్మిది వికెట్ల తేడాతో ఓడించింది.

నిన్న ఉదయం ఆట ప్రారంభించేసరికి ఇంగ్లండ్ 87 పరుగులు చేయవలసి వున్నది ఈ 87 పరుగులను ఇంగ్లండ్ 105 నిమిషాలలో ఒక వికెట్ నష్టానికి పూర్తిచేసింది.

బాబ్‌బార్బర్ 51 పరుగులకు మోర్గాన్ బౌలింగ్‌లో అవుటయ్యాడు. బాయ్‌కాట్ 44 పరుగులు చేసి నాట్ అవుటు.

ఆట ముగియడానికి ఇంకా నాలుగు గంటల వ్యవధి వున్నదనే ఇంగ్లండ్ ఈ టెస్టు పోటీలో విజయం సాధించింది.

కార్మికులకు పెన్షన్

గూడూరులో శ్రీ సంజీవయ్య ఉద్ఘాటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి) గూడూరు, జూన్ 2—

వృద్ధాప్యంతో ఉద్యోగ విరమణ చేసిన కార్మికులకు గ్రాట్యుటీయే కాక, పెన్షన్ సౌకర్యాలు కలిగించే పథకాలను అమలుపరచగలమని మొన్న ఇక్కడ జరిగిన బహిరంగ సభలో కేంద్ర కార్మిక మంత్రి (శ్రీ) దామోదరం సంజీవయ్య వివరించారు.

గూడూరు ధర్మరాజస్వామి మైదానంలో జరిగిన ఈ సభకు డాక్టర్ సుకర రావు దండ్రూరు అధ్యక్షత వహించారు. సభలో శ్రీ సంజీవయ్య దేశంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రమాదాలకు గురయిన కార్మికుల భార్యలకు, బిడ్డలకు ప్రయత్నం పెన్షన్ ఇచ్చే ఏర్పాట్లు చేస్తామన్నారు.

సభలో సదరన్ రైల్వే గూడూరు బ్రాంచ్ ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి శ్రీ డి. శేషయ్య, మైకా వర్కర్ సంఘ సంయుక్త కార్యదర్శి శ్రీ కమ్మెట వెంకటమల్లయ్య అఖిల భారత వర్కర్స్ సంఘ నాయకులు పార్లమెంటు సభ్యులు శ్రీ డి. బి. రెడ్డి, శాసనసభ్యులు శ్రీ టి. సి. కొండయ్య పాల్గొనుట పట్లాడారు. మంత్రి గోవర్ధన్ శ్రీ పొన్నలూరు వీరరామిరెడ్డి సందు ఏర్పాటు చేశారు.

గూడూరు హరిజన సేవాసమితి, రవీంద్ర యువజన సంఘం ఆధ్వర్యంలో శ్రీ వనుకు లేటి సిద్దయ్యనాయుడు అధ్యక్షతన శ్రీ సంజీవయ్య సన్మాన సభ జరిగింది. హరిజన నాయకులు శ్రీయుతులు మల్లి అడిశేషయ్య, అలం పెంచెలయ్య, బండారు కొండయ్య మారెళ్ల కస్తూరిరాయుడు, మకపాటి మస్తానయ్య, మున్నెం శేషదాసు వివిధ సంస్థల తరపున కేంద్ర మంత్రికి పూలమాలలు సమర్పించారు. శ్రీయుతులు డాక్టర్ యుంగర రమణయ్య, ఏమగ వట్టాల రామిరెడ్డి, కాసన వత్యులు ఎం. మునస్వామి, ఎ. ఎ. వర్మనాయుడు తదితరులు మంత్రికి వినతి పత్రాలు అందజేశారు.

ఇండియా దిగుమతి విధానం

జులై ఒకటవ తేదీన ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 2— ప్రభుత్వ కొత్త దిగుమతి విధాన పత్రాన్ని ఒకటవ తేదీన ప్రకటించగలరని నిన్నటిక్కడ అధికారవర్గాలు తెలియజేస్తున్నాయి.

1965-66 ఆర్థిక సంవత్సరంలో మామూలు పద్ధతి అయిన 12 మాసాలవరకు బదులు కొత్తది మాసాలవరకే దిగుమతులకు అనుమతిస్తారు.

నియ్యం ధరలు

కందిపప్పు (తెలి)	100 కి. గ్రా.	74.00
అప్పుడు పప్పు		68.00

ఎంచుకో ! మించిపో !!
ఫస్టు ఫారంలో చేరేందుకు
"శ్రీ గిరిజా గైడ్"
నే ఎంచుకోండి !
అందులో అన్ని సబ్జెక్టు
ఉంటాయి

ధరదరలు

విజయవాడ, జూన్ 2—

కొబ్బరికాయలు [1000]

పెద్ద కురిడీలో కొత్తది	180.00
పాతది	310.00
పాలకొల్లులో కొత్తది	170.00
పాతది	280.00

బియ్యం మార్కెట్

సంది 1 కి. గ్రా	293.00
.. 10 గ్రాం	3.00

అపరాలు

కందులు 100 కి. గ్రా	70.00
మినుములు	57.00
పెసలు	80.00
శనగలు కొత్తది	105.00
పేరుశనగకాయ కొత్తది	82.00
పేరుశనగ నూనె	234.00

మద్రాస్ మార్కెట్

(ఓపెనింగ్)

మద్రాసు, జూన్ 2—

పేరుశనగనూనె	234.00
పెరుశనగపిండి	36.25
అముదం నూనె	185.00
పెరుశనగపప్పు	26.00

విజయరాణి పతాకమ్ సమర్పించు
రేపే విడుదల!
ముగ్గురమ్మాయిలు
మూడు హత్యలు
నిర్మాత జి. యం. కృష్ణంరాజు దర్శకత్వం యోగానంద్
పాటలు ఆరుద్ర మాటలు మహారథి సంగీతం కె. వి. మహాదేవన్, సామర్లి
అందం: ప్రీమియర్ సౌండ్, సైజాం: వాణి

విజయవాడ - శ్రీనివాసమహల్

తెనాలి	శ్రీ సత్యనారాయణ టాకీస్	ఏలూరు	పాండురంగా టాకీస్
నెల్లూరు	వినాయక సినిమా	రాజమండ్రి	కృష్ణాపిక్చర్ పాలెస్
ఒంగోలు	బృందావన టాకీస్	కాకినాడ	క్రౌన్ టాకీస్
భీమవరం	వెంకట్రామా టాకీస్	విశాఖపట్నం	విజయాపిక్చర్ పాలెస్
గుడివాడ	శ్రీనివాస సినిమా	గుంటూరు	కృష్ణ మహల్.

చతురాశాంత పరీత సర్వధరణిన్ శాసింపగా రత్నరా
జిత దండంబు ధరించు రాజు కొరవిన్ చేదాల్చి శోధించుచున్
చితులన్ ద్రోయుచు రుద్రభూమి నరుదెంచెన్ ఎంత చిత్రంబహా!
7 వ వారం!
విజయా వారి
సత్యహరిశ్చంద్ర
దర్శక నిర్మాత... కె. వి. రెడ్డి, B.Sc (HONS)

జవహర్ జీవిత [చిత్ర] చరిత్ర

నెహ్రూ ప్రథమ వర్ధంతి సందర్భంగా "ఆంధ్రజ్యోతి" ప్రచురించిన చాయా చిత్ర ప్రత్యేకానుబంధాన్ని పెక్కుమంది పాఠకుల కోరికపై పుస్తక రూపంలో పునర్ముద్రించాము. దీని వెల 75 పైసలు. పాఠకులు మా ఏజెంట్లద్వారా దీన్ని కొనుక్కోవచ్చు.

50 ప్రతులకు తక్కువ కాకుండా తెప్పించే ఏజెంట్లకు మామూలు మిషన్ ఇవ్వబడుతుంది.

—మేనేజర్, "ఆంధ్రజ్యోతి"

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, పబ్లిక్ వర్క్స్ శాఖ.

చిట్ టెండరు నోటీసు

యీ దిగువ మరుగుపరిచిన పనికి వేయబోవు టెండర్లు "సి" క్లాసు కంట్రాక్టర్ల మంది 72 కంట్రాక్టు ఫారములో సూపరింటెండింగు యింజనీరు విజయవాడ వర్కిలు వారికి విజయవాడలోనున్న వారి ఆఫీసులో ది. 29.6.65 సాయంత్రము గం. 4.00 లకు తీసుకొనబడును. మిగతా వివరములకు దరఖాస్తు పెట్టుకొనవలెను.

పని పేరు	టెండరు నెం.	దరఖాస్తు ఖరీదు
కృష్ణా జిల్లా కరకట్టపీర పెనుమూడినుండి కొమరగుంట వరకు రోడ్డు పటిష్టపరచుట.	37/5 రు. 10.20	42/5 రు. 2.50/-

టెండరు ఫారములకొరకు దరఖాస్తు 22.6.65 వరకు చేయవలెను సూపరింటెండింగు యింజనీరు వారి పైనున్న అడ్రసుగారి పేర వ్రాయవలెను.

(సం) టి. వెంకటపతిరాజు,
సూపరింటెండింగు యింజనీరు,
విజయవాడ వర్కులు.

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2, Editor: Narla Venkateswara Rao